# అభినయ

ఫిబ్రవరి 2006 అభినయ మాధ్యమాల మాసపత్రిక రూ10



'నంది' ప్రత్యేక సంచిక

దర్శక దార్శనికుడు

**Editor**
**Gadde Srinivasa Rao**
Associate Editor
**Gandavaram Subbarami Reddy**
Sub Editor
**P. Narayana Rao**
Parishad Reporter: **Adivi Shankar Rao**

**The only Monthly Magazine on Theatre Arts**
**With Multi Colour Title and Quality Paper & Production**

# అభినయ

అభినయ మాధ్యమాల మాసపత్రిక

**Vol. 3** **RNI-APTEL/04/12589** **February 2006** **Issue: 2**


## Correspondents


**GUNTUR**
**Karanam Suresh - 9848831245**
**NARASARAO PET**
**Sastry - 08647 - 229990**
**MARKAPUR (PRAKASAM Dt.)**
**Akbar Ali - 08596-225780**
**TIRUPATI**
**Raja - 9347046608**
**VIJAYAWADA**
**G.V. Hanumantha Rao - 9397832836**
**TANUKU**
**K. Rajyam - 9848903985**
**KAKINADA**
**Dr. Prasad - 98484 51201**
**PALAKOLLU**
**Peluri Das- 08814 - 227969**
**VIZAG**
**Hema - 98481 33681**
**SRIKAKULAM**
**M.Rama Chandra Rao - 08941-255423**
**WARANGAL**
**Dr.B.Umamaheswara Rao-0870-3090780**
**SHAD NAGAR (MAHABUB NAGAR)**
**T.V. Rangaiah - 08548 - 253200**
**NIZAMABAD**
**V. Ramana Murthy - 9440633114**
**MANCHARIAL**
**Gollapalli Jayaraju - 9247496185**
**KARIMNAGAR**
**M.A. Karim - 94404 88571**
**BELLARY (KARNATAKA)**
**Raju. S. Kulkarni - 09880132147**
**BANGLORE**
**P. Venkateswarlu- 09341320597**
**PUNE**
**V. Ravindar - 020-56218925**


ఇటీవలి కాలంలో తెలుగు నాటక ప్రక్రియ ప్రేక్షక హృదయాలను దోచుకుంటుంది. ఆదరణ కరువౌతుందనుకునే సమయంలో పుంజుకుంది. అయితే ఇక్కడ అందరు గమనించాల్సిన విషయం, మరచిపోతున్న విషయం ఒకటుంది. నాటకానికి మహిళా ప్రేక్షకులు రాకపోవటం. కారణం ఏమై ఉంటుంది? నాటక కథాంశాలేమో డెబ్బై శాతం స్త్రీలకి సంబంధించినవి వుంటున్నాయి. నాటక ప్రక్రియలో సమస్య, పరిష్కారం రెండు లభిస్తాయి. ప్రయోజనాత్మకమైన నాటకానికి స్త్రీలు ఎందుకు రావటం లేదు? కుటుంబంతో కలిసి సినిమాలు చూడలేక పోతున్నాం అని భాధపడే పెద్దమనుషులు కుటుంబ సమేతంగా నాటకాన్నీ ఎందుకు చూడటంలేదు? ఈ విషయాన్ని ఒకసారి అందరూ పరిశీలించాలి. స్త్రీలను నాటకాలు ఆకర్షించ గలిగితే నాటక ప్రదర్శనలు కళకళలాడతాయి. అప్పుడప్పుడు ప్రదర్శించే బాగలేని నాటకాల వల్ల ప్రేక్షకులు తగ్గి వుండవచ్చు. అయితే సినిమాల లానే నాటకాల్లో కూడా బాగున్నవి, బాగాలేనివి ఉంటాయి. అయితే ఎంచుకోవలసిన బాధ్యత ప్రేక్షకులదే. చూసిన ప్రదర్శన బాగాలేనంత మాత్రాన మిగతావి కూడా అలానే ఉంటాయని భావించనవసరం లేదు. నాటక ప్రియులు పిల్లలకి నాటక ప్రదర్శనలు చూపించడం వలన వారి మనోవికాసానికి తోడ్పడుతుంది. సినిమాలు చూసి చెడిపోవచ్చేమో కాని నాటకం చూసి ఎవరు చెడిపోరు.

ఈ సంచిక నంది నాటక ప్రత్యేక సంచికగా వెలువడుతుంది. అనేక మంది విమర్శకుల ప్రశంసలందుకున్న నాటక సమీక్షలు ఈ సంచికతో మొదలవుతున్నాయి. పద్య నాటకాలను 'నంది' నాటకోత్సవం తుది పోటీలకు న్యాయనిర్ణేతగా వ్యవహరించిన గేదెల రామారావుగారు, సాంఘిక నాటకాలు, నాటికల సమీక్షని 'నంది' నాటకోత్సవ ప్రాధమిక స్థాయి న్యాయ నిర్ణేతగా వ్యవహరించిన గండవరం సుబ్బరామిరెడ్డి గారు మీకు అందిస్తున్నారు. ఈ సమీక్షలు ప్రదర్శనలు చూడ లేకపోయిన వారికి, నటించినవారికి కూడా ఉపకరిస్తాయి.

మీ...
గద్దె శ్రీనివాసరావు
ఎడిటర్


Cover Page **: Garikapati Raja Rao** Artist : **S. Rambabu**



***Address for Correspondence***

A B H I N A Y A **Telugu Theatre Monthly**
**# 6-1-181/1, Old C.I.B. Quarters, Opp. Line to Trinethra Super Market,**
**Khairatabad, Hyderabad - 500 004. A.P.**
*Cell: 9391111622 Fax: 040 - 40209930*
**Website : www.abhinayamonthly.com, e-mail: info@abhinayamonthly.com**



**Published with the Financial aid of**

**SANGEET NATAK AKADEMI, New Delhi**

# తెలుగు నాట ఔత్సాహిక నాటకోద్యమం

✍ గొల్లపూడి మారుతీ రావు

తెలుగునాట ఔత్సాహిక నాటకోద్యమాన్ని గురించి వ్రాయడం, తెలుగు నాటక రంగ చరిత్రను విపులీకరించడమే అవుతుంది. ఎంచేతనంటే – ఏ రాష్ట్రంలోనైనా, ఏ దేశంలోనేనా



'పులి స్వారీ'లో ఎం.ఎస్.కె. ప్రభు, శ్రీదేవి తదితరులు

ఔత్సాహికులు, ఔత్సాహిక నాటకోద్యమం లేనిదే "నాటకం" లేదు. క్రీస్తు వెనుక 5వ శతాబ్దిలో గ్రీసు దేశంలో థెస్పిస్ (ఎ) కాలంనాటి గ్రీకు థియేటరు మొదలు ఇంగ్లండులో విక్టోరియా కాలం మధ్య భాగంలో చార్లెస్ డికెన్స్‌తో ప్రారంభమయిన 'అమెచ్యూర్ థియేట్రికల్స్' నుంచి మనదేశంలో దాదాపు 19వ శతాబ్ది ఉత్తరార్థంలో తల యెత్తిన ఔత్సాహిక నాటక పునరుజ్జీవనం వరకూ గల చరిత్రనంతా దాదాపు ఒకే ధోరణిలో వివరించవచ్చును. నేటి పాశ్చాత్య ఔత్సాహిక నాటకోద్యమం పురోగతివల్ల ఏర్పడిన సాంకేతిక, నైతిక సమస్యలకు లోనైతే, మన దేశపు ఔత్సాహిక నాటక రంగం ప్రారంభ దశలోనే తప్పటడుగులు వేస్తున్నదనాలి. మన దేశాన్ని గురించి చెప్తూ ఔత్సాహిక నాటక రంగ పునరుజ్జీవనం అన్నాను. అందుకు కారణం క్రీస్తు వెనుక అయిదవ శతాబ్ది వరకూ పోలేకపోయినా, కొన్ని శతాబ్దాల క్రిందట మన తెలుగు రూపకం రూపులు దిద్దుకొనే రోజులలో ఈ ప్రక్రియకు ఊపిరి పోసినది ఔత్సాహికులే.

ఉత్సాహంతో తమకు తామే నాటక ప్రక్రియను చేపట్టిన వారిని ఔత్సాహికులన వచ్చును. ఈ ఉద్యమం దాదాపు పదిహేను శతాబ్దాల పూర్వం గ్రీకు నాటక రంగంతోనే ప్రారంభమయిందని తెలుస్తోంది. 'నాటక కళ' దాని నుంచి వచ్చే అనుభవం ఏ దేశపు ఔత్సాహికులకయినా సామాన్యం కనుక, ఈ ఉద్యమం పుట్టు పూర్వోత్తరాలు తెలుసుకొంటే మన దేశపు ఔత్సాహిక నాటకోద్యమం యొక్క **వంశవృక్షం అర్థమవుతుంది.**

గ్రీసు దేశంలో 'Dionysis' ఉత్సవాలలో మొదటి సారిగా Chorus ప్రవేశపెట్టిన వ్యక్తి Thespis. దీనిలోని వారంతా ఔత్సాహికులు. చాలా కాలం వరకూ వీరే ఉత్సవాలలో పాల్గొంటూ ఉండేవారు. తర్వాత తర్వాత వృత్తి నాటకాలను (ముఖ్యంగా గ్రీకు వేదాంత నాటకాలకు) స్థానం లభించింది. ఇవి ఔత్సాహిక నటులను గురించి చరిత్రలో దొరికిన మొదటి గుర్తులని చెప్పవచ్చును.

రోమ్‌లో నాటక రంగం చాలాకాలం వరకూ వృత్తి నాటక రంగం చేతిలో ఉన్నమాట నిజమే. కాని రోమన్ సామ్రాజ్య పతనం తర్వాత ఈ కంపెనీలు చెదిరిపోయాయి. నటులు చెల్లా చెదరయిపోయారు. ముఖ్యంగా వేదాంత నాటకం చచ్చిపోయింది. మళ్ళీ 14,15 శతాబ్దాలలో మత (కాదలిక్ చర్చి) ప్రభావం చేత, మళ్ళీ నాటకం పునరుజ్జీవితమయింది. దీనికి ముఖ్య కారకులు ఔత్సాహికులు. ఈ చైతన్యం ఒకేసారిగా ఇంగ్లండు, ఫ్రాన్సు, జర్మనీలలో వచ్చింది. వీరు ప్రదర్శించిన నాటకాలు చాలా మటుకు మత సంబంధమయినవి (Mystery Plays, Miracle Plays). బైబిలులోని నైతిక, పార లౌకిక ధర్మ ప్రచారం వీటి లక్ష్యం. ఈ ప్రచారానికై నాటకాన్ని పూర్తిగా వినోద కార్యక్రమం క్రిందకు మార్చి ప్రజా సమూహాన్ని ఆకిర్షంచి, ఆకట్టే ప్రయత్నం సాగించారు.


ఫ్రాన్స్‌లో పదహారవ లూయీ Comedie Francaise ను స్థాపించాడు. ఇది యూరప్‌లో నాటక సంస్థలన్నింటికీ మాతృ సంస్థ అయింది. అయితే ఔత్సాహిక నాటకాలు రాజాస్థానాలలోని వినోద కార్యక్రమాలు అనే పేరు ఏర్పడిపోయింది.

ఇదిలా వుండగా పద్దెనిమిదవ శతాబ్దిలో ఇటలీ నాటక రంగమంతా దాదాపు ఔత్సాహికుల చేతుల్లోనే నడిచింది. (తర్వాత వీరి ప్రసక్తి జర్మనీ నాటక రంగ చరిత్రలో గోచరిస్తుంది). 1775లో Duke of Veimar ప్రఖ్యాత కవి నాటక రచయిత గెథె (Goethe) ను ఎమెచ్యూర్ Court Theatre డైరక్టరుగా నియమించారు. గెథె తన జీవితకాలమంతా ఈ నాటకరంగాభివృద్ధికై పాటు పడ్డాడు.

పంథొమ్మిదవ శతాబ్ది తొలిభాగంలో మళ్ళీ ఉత్సాహం తగ్గి ఔత్సాహిక ఉద్యమానికి ప్రాణం పోశారు. ఇది నాటక రంగానికి ఒక కొత్త శకం. విక్టోరియా మహారాణి కాలంలో ఈ చైతన్యం మరింత వేగాన్నందుకుంది.

మరొక ప్రక్క అమెరికాలో 20వ శతాబ్ది ప్రారంభంనాటికి Little Theatre Movement చాలా చక్కని కార్యక్రమాలను నిర్వహిస్తోంది. ఔత్సాహిక నాటక రంగం మూడు పువ్వులూ ఆరుకాయలుగా ఉన్న రోజులవి. ఇదే సమయంలో రష్యాలో మాస్కో సమీపంలో గల ప్రాంతంలో స్టానిస్లావ్‌స్కీ అప్పటి వరకూ దేశంలో ఉన్న ఔత్సాహిక నటులను సమీకరించి వృత్తి నాటక రంగానికి (Art theatre) పునాదులు వేస్తున్నాడు.

**(సశేషం)**



'మినిస్టర్'లో తెనాలి శకుంతల, కబీర్ దాస్, బిలాయ్ శర్మ

# దర్శక దార్శనికుడు, ప్రజా కళాయోధుడు డాక్టర్ గరిక పాటి

డాక్టర్ కందిముళ్ల సాంబశివరావు

శ్రమ జీవుల శక్తిని ఆవిష్కరించిన రసరమ్య కళా కృషీ వలుడు, ఆకాశాన విహరించే కళలను ప్రజలకు అంకితం చేసిన విశ్వకళా




డా॥ గరికపాటి రాజారావు

వేత్త... కళ కళ కోసం కాదని; కళ ప్రజల కోసమని; కళ జీవన ప్రస్థానానికి వెలుగు బాటలు చూపాలని... కళ ఒక సాధనం... జన చైతన్యానికి అది ఒక పదునైన ఆయుధం అంటూ గళం విప్పి జన చేతనకు మార్గం చూపిన కళాస్రష్ట... ద్రష్ట డాక్టర్ గరికపాటి రాజారావు. తెలుగు నాటక రంగంలో అతి నూతన, అధునాతన యవనికలను ఆవిష్కరించి నవయువ గళాలను పలికించిన నవయుగ వైతాళికుడు డాక్టర్ గరిక పాటి. నిస్తబ్ధ, నిస్తేజమైన నాటకరంగంలో వినూత్న విలువలను ఆవిష్కరించి తెలుగు నాటక దశనూ, దిశనూ మార్చి కొత్త పుంతలను తొక్కిన ప్రజా కళాకారుడు రాజారావు. దేశానికి సాంస్కృతిక సైన్యం అత్యంత ఆవశ్యకం. ఈ సైన్యం సామాజిక న్యాయం కోసం పోరాటం చేస్తుందని నమ్మిన సాంస్కృతిక యోధుడు గరికపాటి.

గరికపాటి సోమయ్య దేవర; సోమ లింగమ్మ దంపతులకు 1915 ఫిబ్రవరి 5న రాజమండ్రిలో రాజారావు జన్మించారు. విద్యార్థిగా ఉన్నప్పుడే విచిత్ర వేషాలు వేసి అందరి మెప్పులను పొందాడు. ఆదిభట్ల నారాయణ దాసుగారి ఆటకూ, పాటకూ తాళం వేసి ఆయన మెప్పులను చిన్న వయసులోనే పొందడం విశేషం. సికిందరా బాద్ లాలాగూడా వర్క్‌షాపులో తండ్రి ఉద్యోగం చేస్తున్నప్పుడు సత్య హరిశ్చంద్రలో మాతంగ కన్య వేషం వేసి రంగస్థల ప్రవేశం చేశారు. 15 సంవత్సరాల వయస్సులోనే నాగేశ్వరమ్మతో వివాహం జరిగింది. తండ్రి పని చేసిన లాలా గూడా వర్క్‌షాపులోనే ఉద్యోగం చేసిన రాజారావు పై ఉద్యోగి దాష్టీకం భరించలేక రాజీనామా చేశారు. విజయనగరంలోని మేనమామ సుబ్రమణ్యం వద్ద యస్.యస్.యల్.సి; మద్రాసులో యల్.ఐ.యమ్ కోర్సును చదివారు. మద్రాసులో యల్ఐయమ్ చదువుతున్నప్పుడే గుళ్లపల్లి నారాయణ మూర్తి రచించిన 'విడాకులు' నాటకానికి దర్శకత్వం వహించిన రాజారావు అనంతర కాలంలో పలువురు కళాకారులను పరిచయం చేశారు. మద్రాసులో రాజారావు దర్శకత్వంలో ప్రదర్శించిన షాజహాన్ నాటకం పలు సంచలనాలను సృష్టించింది. షాజహాన్‌గా యస్.వి.ఆర్. సాంబశివరావు; జహనారాగా డాక్టర్ కొమ్మిపాటి గంగాధర రావు, ఔరంగ జేబుగా రాజారావు అద్భుతంగా నటించి పలువురి ప్రశంసలు పొందారు. సుప్రసిద్ధ నటులు, రూపశిల్పి దేవీప్రసాద్ రాయ్ చౌదరి ఈ నాటకంలో రాజారావుకు మేకప్ వేయడం విశేషం.


రాజారావు మద్రాసులో విద్యార్థులను సమీకరించి భమిడి పాటి బాగుబాగు; గాలిబాల సుందరరావు 'అపోహ' వంటి నాటి కలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా పుచ్చలపల్లి సుంద రయ్య సోదరుడైన డాక్టర్ రామచంద్రా రెడ్డి; డాక్టర్ రామ దాసుతో దినదిన ప్రవర్ధ మానమైన స్నేహంతో



ప్రజానాట్య మండలి రాష్ట్ర దళంలో డా॥ రాజారావు, డా॥ మిక్కిలినేని, తదితరులు

డాక్టర్ రాజారావు మార్క్సిజం వైపుకు ఆకర్షితులయ్యారు. విజయవాడకు సమీపంలోని పెనమలూరులో వైద్యశాలను ప్రారంభించారు. పరిసర గ్రామాలలోని ఔత్సాహికులను సమీకరించి ఖిల్జీరాజ్య పతనం; రంగూన్ రౌడీ నాటకాలను ప్రదర్శించారు. ఫాసిస్ట్ వ్యతిరేకోద్యమంలో భాగంగా విజయవాడ పరిసర ప్రాంతాలలో బాల, యువజన సంఘాలను స్థాపించారు. 1943లో బొంబాయిలో జరిగిన అఖిల భారత అభ్యుదయ రచయితల సంఘ మహాసభల మూలంగా భారతీయ నాటక రంగంలో విశేషించి తెలుగు నాటక రంగంలో పెనుమార్పులు సంభవించాయి. ఈ మహాసభల్లో ఇండియన్ పీపుల్స్ థియేటర్ ఆవిర్భావం జరిగింది. 'ఇప్టా' కన్వీనర్‌గా డాక్టర్ రాజారావు ఎన్నుకోబడ్డారు. ఇప్టా అనుబంధ శాఖగా ఏర్పడిన ప్రజానాట్య మండలి రాష్ట్ర దళం దర్శకులుగా డాక్టర్ రాజారావు వ్యవహరించారు.

డాక్టర్ రాజారావు ప్రజా నాట్యమండలి ఆధ్వర్యంలో పలు జిల్లాలలో శిక్షణా శిబిరాలను ఏర్పాటు చేశారు. కళాకారులకు దర్శకుడిగా శిక్షణ ఇవ్వడంతో పాటు క్రమశిక్షణను రంగరించి తీర్చిదిద్దారు. డాక్టర్ రాజారావు కృషితో జానపద కళా రూపాల నుండి నాటకం వైపుకు ప్రజా నాట్యమండలి ప్రయాణించింది. ప్రజా నాట్యమండలి చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించ దగిన 'మా భూమి' నాటకం సంచలనాలకు చిరునామాగా నిలిచింది. తెలంగాణా రైతాంగ



డా॥ గరికపాటి రాజారావు

పోరాట ఇతివృత్తంతో సుంకర – వాసిరెడ్డి రచించిన ఈ నాటకం తెలుగు నేలపైనే కాదు భారతీయ నాటక రంగంలోనే కొత్త సంప్రదాయాలను నాందీ గీతం పలికింది. రాష్ట్ర దళం ప్రదర్శించిన మా భూమి నాటకానికి డాక్టర్ రాజారావు దర్శకత్వం వహించడమే కాకుండా పట్వారీ వెంకట్రావు పాత్రను అనితర సాధ్యంగా పోషించారు. తెలుగువారి అపురూప జానపద కళా ప్రక్రియలు పాశ్చాత్య సంస్కృతి పెనుహోరులో కొడిగట్టిన దీపంలాగా రెపరెపలాడుతున్న తరుణంలో ఆ కళారూపాలను పునరుద్ధరించిన ఘనత ప్రజానాట్య మండలిదే. ఆ జానపద కళా ప్రక్రియలను వర్తమాన ఇతివృత్తాలను జోడించి రాజారావు అత్యద్భుతంగా ప్రదర్శించారు.

ప్రపంచాన్ని తన ఉక్కు పిడికిలిలో బంధించాలని కలలుగనే నియంత హిట్లరు చరిత్రను 'హిట్లరు భాగోతం' అనే వీధి నాటకంగా రాజారావు ప్రదర్శించారు. ఈ కళారూపం పతాక సన్నివేశంలో ఎర్రసైనికుని పాత్రలో రాజారావు ప్రళయ భీకరమైన నృత్యం చేస్తూ హిట్లరును అంత మొందించే సన్నివేశం ఆకాలంలో సంచలనంగా నిలిచింది. ఒక ప్రింటింగ్ ప్రెస్‌లో అక్షరాలను కంపోజింగ్ చేయడం నుండి ట్రెడిల్ తొక్కడం, ప్రింటింగ్ పేపర్లను తీయడం వరకూ గల పనిక్రమాన్ని ప్రెస్ వర్కర్ నృత్య నాటికగా రూపొందించి వందలాది ప్రదర్శన లిచ్చారు.

ఆత్రేయ: పరివర్తన, ఈనాడు, భయం నాటకాలను ఆంధ్ర నాటక కళాపరిషత్ పోటీలలో ప్రదర్శించి బహుమతులను పొందారు. అల్లూరి సీతారామరాజు నాటకాన్ని ఆంధ్రదేశంలోనే కాక ప్రవాసాంధ్ర ప్రాంతాలలో కూడా ప్రదర్శించారు. ఈ నాటకానికి దర్శకత్వం వహించడమే కాకుండా రూదర్ ఫర్డ్ పాత్రను రాజారావు అనితర సాధ్యంగా పోషించారు. ఈ నాటకాన్ని చలన చిత్రాన్ని మరిపించే రీతిలో సాంకేతిక విలువలతో ప్రదర్శించి ప్రేక్షకులను ఉర్రూత లూగించారు. మరాఠీ రచయిత మాయా సావార్కర్ రచించిన జై భవానీ నాటకాన్ని యన్. జగన్నాథ్ ఆంధ్రీకరించగా ఆ నాటకాన్ని గరికపాటి దేశభక్తి ప్రబోధాత్మకంగా జనరంజకంగా ప్రదర్శించారు. గరికపాటి స్వీయ నిర్మాణ దర్శకత్వంలో 'పుట్టిల్లు' చిత్రాన్ని నిర్మించారు. ఈ చిత్రం ద్వారా జమున, అల్లు రామలింగయ్య, పెరుమాళ్ళు, చదలవాడ వంటి నటులతో పాటు మోహన్‌దాస్, తాతినేని చలపతి రావును సంగీత దర్శకులుగా తెలుగు తెరకు పరిచయం చేశారు. స్త్రీ తండ్రి, భర్త, కొడుకుల చాటున, వంటింటా పురిటింటా అణిగి మణిగి తెల్లవార్చుకొనే బ్రతుకు నుండి పురుషునితో పాటు సమానంగా సమాజాభివృద్ధికి పాటు పడగలదనే ఇతి వృత్తంతో నిర్మించిన పుట్టిల్లు చిత్రం బాక్సాఫీసు వద్ద బోల్తాకొట్టి ఘోరంగా పరాజయం పొందింది. మూడు దశాబ్దాలకు ముందే స్త్రీ స్వాతంత్ర్యానికి అద్దం పట్టిన ఈ చిత్రాన్ని ఆనాటి ప్రజలు స్వాగతించనందునే పరాజయం చెందినట్టు ఆనాటి విమర్శకులు; పత్రికలు సమీక్షించాయి. ఈ చిత్రంలో ప్రతి నాయకుడు రాఘవరావు పాత్రను రాజారావు పోషించారు. జై భవానీ నాటకాన్ని నాటి రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ సమక్షంలో ప్రదర్శించారు. నాటకాన్ని కేవలం 15 నిముషాలు మాత్రమే చూడగలనని చెప్పిన సర్వేపల్లి రెండున్నర గంటల సమయాన్ని వెచ్చించి రాజారావును ప్రశంసించారు. జై భవానీ నాటకాన్ని ప్రదర్శించే సమయంలో గుండెనొప్పి రావడంతో తీవ్ర అస్వస్తతకు గురయ్యారు. ఇదే సమయం లో దేవుడు చేసిన మేలు చిత్రాన్ని నిర్మించడానికి ప్రయత్నించినా ఆర్థిక ఇబ్బందుల వల్ల అర్ధాంతరంగా నిలిచి పోయింది. దీనితో మానసికంగా కుంగి పోయిన రాజారావు 1963 సెప్టెంబర్ 8న మద్రాసులో మరణించారు.

"కళాకారుడు వ్యక్తిగత వ్యామోహాలకు తావివ్వకుండా జీవించాలి. అలా జీవించగలిగితే చాలు. కళపట్ల పురోగమించడానికి అవకాశాలు ఏర్పడడం సహజం. పుట్టుకతో ఎవ్వరూ గొప్ప వారు కాదు. కాలేరు. ప్రతి కళాకారుడు నిర్విరామ; నిరంతర కృషివల్ల, తపస్సు వల్ల, స్వయంప్రతిభ వల్లనే గొప్పవారు అయ్యారు. అలాంటి వారిని చూసి ఇతరులు పుట్టుకతో వచ్చిన విద్య అంటారు. ప్రపంచంలో ఆషామాషీగా ఎవ్వరూ మహానటులు కాలేరు." అని నమ్మిన డాక్టర్ రాజారావు తెలుగు నాటక రంగంలో దర్శకుడు అనే పదానికి ఒక గుర్తింపును, గౌరవాన్ని మొదటిసారిగా కలిగించారు. నాటక ప్రదర్శనలో పాత్రల కదలికలు, హావ భావాలు వ్యక్తీకరణకు రంగస్థలంపై సర్క్యులర్ మూవ్‌మెంట్; పారలల్ మూమెంట్, యాంగ్యులర్ మూవ్‌మెంట్లను తొలిసారిగా ప్రవేశ పెట్టారు. సినిమా వేషాల కోసం మద్రాస్ వచ్చిన కళాకారులు ఆకలితో నకనక లాడటం చూసి తన ఇంటి ఆవరణలో ఒక పాక వేయించి వారికోసం మంచాలను ఏర్పాటు చేశారు. రాజారావు భార్య నాగేశ్వరమ్మ తన ఇంటికి వచ్చిన ప్రతి కళా కారునికీ అన్నం పెట్టి ఆదరించేది. డాక్టర్ రాజా రావు పరితాపం; వీరనారి అనే నాటికలను రచించారు. రాజమండ్రిలో రాఘవ కళా సమితి పేరుతో గ్రంథాలయాన్ని నెలకొల్పి విలువైన నాటక గ్రంథాలను సేకరించారు. ప్రజా నాట్య మండలిలో రచయితగా; నటుడిగా, దర్శకునిగా, ప్రయోక్తగా, కార్యదర్శిగా బహుముఖీనంగా కృషి చేసిన రాజారావు ప్రభుత్వ నిర్బంధానికి గురయ్యారు. పళనియప్పన్ క్యాంపులో ఎన్నో చిత్ర హింసలకు గురై చివరకు ఊహించని విధంగా మృత్యు ముఖం



ఆంధ్ర నాటక కళా పరిషత్‌లో ప్రసంగిస్తున్న డా॥ గరికపాటి రాజారావు

నుండి తప్పించు కొన్నారు. రాజమండ్రిలో విశాలాంధ్ర మహాసభలను ఘనంగా నిర్వహించారు. కొప్పరపు సుబ్బారావు లిటిల్ థియేటర్ వికాసానికి కృషి చేశారు.

"ప్రతినటుడూ తనపాత్ర పోషణలో లీనమై ఉత్తమ నటనను ప్రదర్శించేందుకు దోహదం చేసే పంచేంద్రియ జ్ఞానంతో పాటు ఆరవ జ్ఞానం ఉండాలి. ఆరవజ్ఞానం అంటే సమయస్ఫూర్తి; సమయజ్ఞత. ఈ ఆరవ జ్ఞానం ఉన్నప్పుడు ఆయా సంక్లిష్ట పరిస్థితులను ఎదుర్కొని ప్రదర్శనను దిగ్విజయం చేసే అవకాశం కలుగుతుంది. అయాచితంగా తటస్థపడే ఆయా అవాంఛనీయ ఘట్టాలనే దుష్టశక్తుల పాలిటి రక్షణ కవచం ఈ ఆరవ జ్ఞానం. అందుకే ప్రతి నటుడూ సమయస్ఫూర్తి ఆవశ్యకతను గ్రహించవలసిన అవసరం ఎంతైనా ఉందని" రాజారావు నటుడు – సమయస్ఫూర్తి అనే వ్యాసంలో పేర్కొన్నారు. తన అనుభవాలను, నటీనటుల శ్రద్ధను గురించి, అభినయాన్ని గురించి సహచర నటులకు చక్కని సలహాలను ఇచ్చేవారు. రంగస్థలం మీద మీరు ఒదిగి పోకండి. స్వేచ్ఛగా తిరుగాడండి. సందర్భాన్నీ, సన్నివేశాన్నీ క్షుణ్ణంగా ఆకళించు కొనండి. ప్రదర్శన తేదీని తొందరపడి ముందుగానే నిర్ణయించుకోకండి. రిహార్సల్స్ చేయగా మిఠాయి ఉండ తిన్నట్టు తియ్యటి అనుభూతి కలుగుతుంది. అప్పుడు నిర్ణయించుకోండి. ప్రదర్శన రోజున నటిస్తున్న పాత్రను ప్రేమించండి. తోటి పాత్రలతో అవగాహన పెంచుకోండి". అని రాజారావు సహచర నటులకు తరచూ హిత బోధ చేసేవాడు.



బొంబాయిలో ఆంధ్ర ప్రజా నాట్యమండలి రాష్ట్రదళం ప్రదర్శించిన మా భూమి నాటకంలో డా॥ రాజారావు, కోసూరు పున్నయ్య, పద్మశ్రీ నాజర్, బి. పురుషోత్తం తదితరులు


దర్శకుని విధి విధానాలను రాజారావు సూత్రీకరించారు. "దర్శకుడు మొదటి సమావేశంలో నటీనటులకు మొత్తం నాటకాన్ని చదివి వినిపించాలి. అప్పుడే పాత్రల మధ్య సంబంధ బాంధవ్యాలూ, నటనలో తీసుకు రావలసిన మెరుగులు గురించి జాగ్రత్తగా విశదీకరించాలి. వాచకం గురించి అవలంబించ వలసిన శైలిని గూర్చి సుబోధకం చేయాలి. ఈ విపులీకరణకు కనీసం ఐదు గంటలు వెచ్చించాలి. వాచకాభినయాన్ని ప్రాక్టీసు చేయాలి. ఒక చోటనే కూర్చుని ప్రాక్టీసు చేయడంలో ముఖ కవళికలు; చలన ప్రతి చలనాలను దృష్టి యందుంచుకొని సమిష్టి యందుంచుకొని సమిష్టి మేళవింపు వస్తుందని తృప్తి కలిగే వరకు ఈ విధంగా చేయడం అవసరం. అక్కడే స్టేజి వాయిస్ శృతులను ఏర్పాటు చేసుకోవాలి. దానికి కనీసం పది గంటల కాలం వెచ్చించ వలసిన అవసరం ఉంటుంది. ఈ కాలమందే నటీనటులు తమ పోర్షన్‌ను పూర్తిగా కంఠస్థం చేయవలసి ఉంటుంది. తరువాతనే మామూలు కదలికలకు ఉపక్రమించ వలసి ఉంటుంది. రిహార్సల్స్‌లో అత్యంత జాగ్రత్త వహించ వలసిన భాగం ఇదే. నటన యొక్క ఆంగిక; సాత్విక; వాచకాభినయాల మేళవింపు ఈ విభాగంలోనే జరగాలి. అని రాజారావు పేర్కొన్నారు.

డాక్టర్ రాజారావు ప్రజానాట్య మండలి కి ప్రచండ ప్రచాలకుడు. డాక్టర్ రాజారావు ఒక వ్యక్తికాదు. ఒక వ్యవస్థ. ప్రాచ్య పాశ్చాత్య నాటక ధోరణులను క్షుణ్ణంగా ఆకళింపు చేసుకొన్న మహా మేధావి. తెలుగు నాటక రంగాన ఒక ధృవతారగా వెలిగిన రాజారావు తానేమిటో, తన బాధలేమిటో ఇతరులకు తెలియన్వికుండా వందలాది మంది కళాకారులను తీర్చిదిద్దిన వైతాళికుడు. తెలుగు నాటక రంగానికి చేసిన సేవలకు గుర్తింపుగా రాజమండ్రిలో శిలావిగ్రహాన్ని ఏర్పాటు చేశారు.


సుప్రసిద్ధ నాటక రచయిత డాక్టర్ కందిమళ్ల సాంబశివరావు రచించిన ఆరునాటికలు ఉప్పకప్పరంబు, సారాసంహారం, ముద్రారాక్షసం, నల్లసముద్రం, వఱడు, ఖడ్గసృష్టి నాటికలు



# అనగనగా ఆరు నాటికలు



పేరుతో నాటికల సంపుటిగా వెలువడింది.

వెల : రూ. 150/-, పోస్టేజి ఉచితం.

కావలసిన వారు తమ ఎం.ఒ./డి.డి.లను 'అభినయ' పేరిట పంపండి. మాకు అందిన వారం రోజులలో అనగనగా ఆరు నాటికలు మీ చేతిలో ఉంటాయి.

చిరునామా :

ఎడిటర్, అభినయ మాసపత్రిక, 6-1-181/1, ఓల్డ్ సి.ఐ.బి. క్వార్టర్స్, ఖైరతాబాద్, హైదరాబాద్ - 500 004.

సెల్ : 9391111622

# నంది నాటకాల్లోని వస్తు వైవిధ్యం

## పద్య నాటకాలు

| | |
|---|---|
| సామ్రాట్ అశోక, పల్నాటి భారతం, రాణీరుద్రమ | చారిత్రకం |
| వాసవీ కన్యక | (ప్రజాక్షేమం కోసం ఆత్మత్యాగం – చారిత్రక, పౌరాణిక కాల్పనిక పంచకూళ్ల కషాయం) |
| ఉషాపరిణయం | (భారత కథ) |
| శ్రీ సీతా కళ్యాణం | (రామాయణం) |
| నారద సంసారం | (పౌరాణిక, కాల్పనికం) |
| వరవిక్రయం | (సాంఘికం – వరకట్న సమస్య) |
| యేసేపు విజయం | (క్రైస్తవ కథ – కాల్పనికం) |
| పంచమ ధర్మం | (ఆధ్యాత్మిక చింతన – ఐతిహ్యం) |

## సాంఘిక నాటకాలు

| | |
|---|---|
| వలస | (సామాజిక న్యాయం) |
| పరమాత్మా వ్యవస్థితః | (మత సామరస్యం) |
| నరావతారం | (మానవజన్మ సార్థకత) |
| ట్రెండ్ మారింది | (స్వార్థం వైపు పరుగు తీసే యువతరం) |
| నిశ్శబ్దం | (వైద్య వృత్తిలో అమానుషత్వం) |
| షోకాజ్ నోటీస్ | (సినిమా పరిశ్రమలో అవాంఛనీయ ధోరణులు) |
| మేధావులకు ఓ నాటకం | (కలుషితమౌతున్న గురుపీఠం) |
| మూడో పురుషార్థం | (అనైతిక ప్రవర్తనలో కామానికి పెద్ద పీటవేసే ప్రవృత్తి) |
| అజమాయి 'షీ' | (స్త్రీ పట్ల పురుషాహంకారం) |
| రైలాగని స్టేషన్ | (జీవితంలో ఒకసారి జార విడుచుకొన్న అవకాశం మళ్ళీ రాదు) |

# నాటికలు

| | |
|---|---|
| ఏరువాక సాగాలి | (అన్నదాత జీవితంలో కష్టాలూ – కన్నీళ్లు) |
| నోట్ దిస్ పాయింట్ | (అనాథలను ఆదరించడం సంఘానికి మేలు అనే సందేశం) |
| పుట్టింది ఎందుకో | (సామాజిక బాధ్యత – ఏదో ఒక మేలు చెయ్యక పోతే మానవ జన్మకు సార్థకత లేదు) |
| యమా ! అయాంసారీ | (మంచి సినిమాలు రావాలని ఆకాంక్ష) |
| శాంతి యుద్ధం | (సామాజిక సమస్య – తీవ్రవాదులు, పోలీసుల మధ్య నలిగి పోతున్న సామాన్య ప్రజల గోడు) |
| అని తెలుస్తోంది | (తమ స్వార్థ ప్రయోజనం కోసం వార్తలను వక్రీకరించి వ్యథార్తులను మరింత కుంగదీస్తున్న మీడియా ధోరణి) |
| అభయారణ్యం | (మానవత్వం – ప్రాణాలు కాపాడే వైద్యుడు, శరీర భాగాలను అమ్ముకొనే వ్యాపారిగా మారితే...?) |
| వేట | (ఆఫీసులో పని చేసే ఉద్యోగినిపై లైంగిక వేధింపులు) |
| 'న'కు దీర్ఘమిస్తే | (మానవ సంబంధాలలో ఆత్మీయతా బంధం) |
| మిస్డ్‌కాల్ | (చదువులకే ప్రాధాన్యం యిస్తూ, పిల్లల ప్రవర్తన గురించి పట్టించుకోని తల్లిదండ్రులకు కనువిప్పు) |
| పరిష్వంగం | (శవం మీది పైసలకు కక్కుర్తి పడే నికృష్ట జీవుల పాపపంకిలం) |
| మృగం | (జానపద కళారూపాలను సంరక్షించుకోవాలనే ఆర్తికి ప్రతిరూపం) |

---

తిరుపతిలో జరిగిన నందినాటకోత్సవాలలో ప్రదర్శితమైన నాటకాలను ఆద్యంతమూ తిలకించిన నాటకాభిమానుల నుంచి అభినయ అభిప్రాయాలు సేకరించింది. ప్రదర్శనలపై వారిచ్చిన అభిప్రాయాలను క్రోడీకరిస్తే నాటక నాటికల ప్రాధాన్య క్రమం (ఆర్డర్ ఆఫ్ మెరిట్) ఇలా ఉంది.

| పద్యనాటకాలు | సాంఘిక నాటకాలు | నాటికలు |
|---|---|---|
| **1.** వాసవీ కన్యక | **1.** పరమాత్మా వ్యవస్థితః | **1.** శాంతి యుద్ధం |
| **2.** పల్నాటి భారతం | **2.** ట్రెండ్ మారింది | **2.** మిస్డ్‌కాల్ |
| **3.** పంచమ ధర్మం | **3.** వలస | **3.** ఏరువాక సాగాలి |
| **4.** రాణీ రుద్రమ | **4.** మూడో పురుషార్థం | **4.** 'న'కు దీర్ఘమిస్తే |
| **5.** శ్రీ సీతాకళ్యాణం | **5.** రైలాగని స్టేషన్ | **5.** నోట్ దిస్ పాయింట్ |
| **6.** యేసేపు విజయం | **6.** నిశ్శబ్దం | **6.** పుట్టింది ఎందుకో |
| **7.** వరవిక్రయం | **7.** నరావతారం | **7.** వేట |
| **8.** ఉషా పరిణయం | **8.** అజమాయి 'షీ' | **8.** పరిష్వంగం |
| **9.** నారద సంసారం | **9.** మేధావులకు ఓ నాటకం | **9.** అభయారణ్యం |
| **10.** సామ్రాట్ అశోక | **10.** షోకాజ్ నోటీసు. | **10.** యమా ! అయాంసారీ ! |
| | | **11.** మృగం |
| | | **12.** అని తెలుస్తోంది |

(మొదటి రోజు మైక్‌లు సరిగా పని చెయ్యని దోషానికి, నిర్వాహకుల నిర్లక్ష్యానికి సామ్రాట్ అశోక, వలస, ఏరువాక సాగాలి, వరవిక్రయం నాటక నాటికలు బలైపోయాయి)

# ఎనిమిదవ నంది నాటకోత్సవం-2005

ఎనిమిదవ నంది నాటకోత్సవం 2005లో పాల్గొన్న నాటక సమాజాలు, పద్య నాటకాలు, సాంఘిక నాటకాలు, నాటికలు, రచయితలు, దర్శకులు, న్యాయనిర్ణేతలు

2006 జనవరి 16 నుండి 23 వరకు



నంది నాటకోత్సవంలో ప్రసంగిస్తున్న కె.వి. రమణాచారి, ఐ.ఎ.ఎస్.

తిరుపతి మహతి ఆడిటోరియంలో జరిగిన నంది నాటకోత్సవం-2005లో ప్రదర్శించిన ప్రదర్శనల వివరాలు.

**పద్య నాటకాలు :**

శ్రీవిజయవాణి కళాసమితి & సి.వి.యన్.కల్చరల్ వింగ్ ఒంగోలు 'సామ్రాట్ అశోక' రచన తరిగోపుల కోటేశ్వరరావు దర్శకత్వం సి.వి.శివప్రసాద్, కళాతరంగిణి విశాఖపట్టణం 'వర విక్రయం' రచన కాళ్ళకూరి నారాయణరావు దర్శకత్వం కె.జి.ఆర్. గాంధీ, శ్రీ సాయి బాబా నాట్య మండలి విజయవాడ "ఉషాపరిణయం" రచన దర్శకత్వం పొన్నపల్లి విశ్వనారాయణ కృష్ణ రాష్ట్ర రంగస్థల కళాకారుల ఐక్యవేదిక గరిడేపల్లి 'శ్రీ సీతాకళ్యాణం' రచన నాగశ్రీ దర్భివీరరాఘవాచారి దర్శకత్వం సాయిలు, అజిత ఆర్ట్ థియేటర్స్ ఈదర 'యోసేపు విజయం 'రచన ఆర్. బాలస్వామి దర్శకత్వం పి.మరియదాసు, నవోదయా ఆర్ట్స్ అకాడమీ సికిందరాబాద్ 'పంచమ ధర్మం' రచన సాయి బ్రహ్మానందం గోర్తి దర్శకత్వం ఎమ్. రమణమూర్తి సావేరి సాంస్కృతిక సంస్థ హైదరాబాద్ 'నారదసంసారం' రచన మంచికంటి వెంకటేశ్వరరావు దర్శకత్వం ఎ. నాగభూషణం, గంగోత్రి పెదకాకాని 'పల్నాటి' భారతం, రచన ధనేకుల వెంకటేశ్వరరావు దర్శకత్వం నాయుడుగోపి, సవేరా ఆర్ట్స్ కడప 'వాసవీ కన్యక' రచన పల్లేటి లక్ష్మీకులశేఖర్ దర్శకత్వం ఆళ్ళూరి వెంకటయ్య, విశ్వ శాంతి కల్చరల్ అసోసియేషన్ హైదరాబాద్ రాణి రుద్రమ రచన ఆకెళ్ళ దర్శకత్వం బి. ఎమ్. రెడ్డి.

**సాంఘిక నాటకాలు**

కల్పనా కళానికేతన్ నరసరావుపేట 'వలస' రచన నాగరాజు గంధం దర్శకత్వం యస్. యమ్. బాషా, వి.టి.పి.ఎస్. కల్చరల్ అసోసియేషన్ ఇబ్రహీంపట్నం 'పరమాత్మా వ్యవస్థితః' రచన నందగిరి దర్శకత్వం డా॥పి. బ్రహ్మానందరావు కళావర్షిణి హైదరాబాద్ 'నరావతారం' రచన ఎమ్.ఎస్. చౌదరి దర్శకత్వం రాజ్‌కుమార్, గురజాడ కళానికేతన్ భీమవరం 'ట్రెండ్ మారింది' రచన కాశీవిశ్వనాథ్ దర్శకత్వం మామిడిపల్లి సత్యనారాయణ, వంశీనిరంజన్ కళాకేంద్రం హైదరాబాద్ 'నిశ్శబ్దం' రచన దర్శకత్వం బి.వి. ప్రసాదరావు, గుంటూరు పుట్టింది ఎందుకోరచన ఎన్.కె. హుస్సేన్ దర్శకత్వం బహురూప నట సమాఖ్య విశాఖ పట్టణం 'షోకాజ్ నోటీస్' రచన దర్శకత్వం ఎన్.కె. మిశ్రో, గంగోత్రి పెదకాకాని 'రైలాగని స్టేషన్ రచన డా॥ పి.వి. రామకుమార్ దర్శకత్వం నాయుడు గోపి, ఎన్.టి.ఆర్. కల్చరల్ అసోసియేషన్ ఒంగోలు 'మేధావులకు ఓ నాటకం' రచన కె.వి. సుబ్బారావు రచన దర్శకత్వం యస్. వి. దియంగ్‌మెన్స్ హ్యాపీక్లబ్ కాకినాడ 'మూడోపురుషార్థం' రచన ఆకెళ్ల దర్శకత్వం సి.ఎన్. మూర్తి, అమృతవర్షిణి కల్చరల్ అసోసియేషన్ హైదరాబాద్ 'అజమాయిషి' రచన రావినూతల పేమకిషోర్ దర్శకత్వం ఎమ్. బంజరప్ప.

**నాటికలు :**

అరవింద ఆర్ట్స్ తాడేపల్లి 'ఏరువాక సాగాలి' రచన వల్లూరు శివప్రసాద్ దర్శకత్వం గంగోత్రి సాయి, కల్పనా కళానికేతన్ నరసరావుపేట 'నోట్‌దిస్ పాయింట్' రచన శైల చందన దర్శకత్వం ఎస్.ఎమ్. బాషా, కళాలయ కొలకలూరు యోపూరి హరిబాబు, అంజుఆర్ట్ థియేటర్ హైదరాబాద్ "యమా అయాంసారీ!" రచన దర్శకత్వం గంగాధర్‌వీర్ల, కళాలహరి విశాఖపట్నం, శాంతి యుద్ధం, రచన ఆకెళ్ల దర్శకత్వం పి.సి.హెచ్. నాయుడు, గురజాడ కళామందిర్ విజయవాడ 'అని తెలుస్తుంది' రచన సంజీవి దర్శకత్వం పిళ్ళా నటరాజ్, కొండవీటి కళా స్రవంతి లింగారావు పాలెం 'అభయారణ్యం' రచన దర్శకత్వం మండేపూడి పూర్ణ, విశ్వశాంతి కల్చరల్ అసోసియేషన్ హైదరాబాద్ 'వేట' రచన చెఱకువాడ సత్యనారాయణ దర్శకత్వం



తిరుపతి ఎం.ఎల్.ఎ. వెంకటరమణ ను సత్కరిస్తున్న ఎఫ్.డి.సి. ఛైర్మన్ జి. ఆదిశేషగిరిరావు



నంది నాటకోత్సవ ముగింపు దృశ్యం

బి.యమ్.రెడ్డి, వంశీనిరంజన్ కళాకేంద్రం హైదరాబాద్ న 'కుదీర్ఘమిస్తే' రచన దర్శకత్వం బి.పి. ప్రసాదరావు, గంగోత్రి పెదకాకాని 'మిస్డ్‌కాల్' రచన వల్లూరి శివప్రసాద్ దర్శకత్వం నాయుడు గోపి, యువనిక ఒంగోలు 'పరిష్వంగము' రచన దర్శకత్వం జె. యస్. రాజశేఖర్ కళాహారతి-తిరుమాలి కాకినాడ 'మృగం' రచన ఉమ దర్శకత్వం వి. రాంబాబు.

## ప్రాథమిక స్థాయి న్యాయ నిర్ణేతలు

**పద్యనాటకం** జి.ఎస్.ఎన్. శాస్త్రి, బి.సి. కృష్ణ, పురుషోత్తమా చార్యులు, **సాంఘికనాటకాలు.** కె.యస్.టి.శాయి, తైలం లక్ష్మీ నారాయణ, దీన్‌బద్రు, **నాటికలు** గండవరం సుబ్బరామిరెడ్డి, ఎల్. జయప్రకాష్, కోనహేమచంద్

## ఎనిమిదివ నంది నాటకోత్సవం - 2005 బహుమతి విజేతలు

ఎనిమిదవ నందిలో ఉత్తమ పద్యనాటకంగా పల్నాటి బారతం ఉత్తమసాంఘిక నాటకంగా పరమాత్మవ్యవస్థితం, ఉత్తమసాంఘిక నాటికగా 'న' కుదీర్ఘమిస్తే' బంగారు నందులను అందుకున్నాయి. ఈ మూడు విభాగాల్లో వ్యక్తిగత బహుమతుల వివరాలు

## పద్యనాటకాలలో బహుమతులు

ప్రత్యేక జ్యూరీ అవార్డు 'శ్రీ సీతా కళ్యాణం', ఉత్తమ మేకప్ ఎమ్. మదన్, పార్థసారధి: (పల్నాటి భారతం), ఉత్తమలైటింగ్ : పి. భాస్కరశర్మ (ఉషాపరిణమం) ఉత్తమస్టేజి అలంకరణ : హరిబాబు (సురభి) (వాసవి కన్యక), ఉత్తమ ప్రతినాయకుడు : టి.వి. జయప్రకాష్‌రెడ్డి (రాణి రుద్రమ), ఉత్తమ బాలనటుడు : చి॥ జె. శివప్రసాద్ (వాసవీ కన్యక), ఉత్తమ హాస్యనటుడు : ధవళ సన్యాసిరావు (వరవిక్రయం) ఉత్తమ సహాయనటుడు :బి.ఎ. నాయుడు (వరవిక్రయం) ఉత్తమ సంగీత దర్శకుడు : వై.కృష్ణమూర్తి & ఎస్. నవకాంత్ (వాసవీ కన్యక) ఉత్తమనటి : ఎమ్ లక్ష్మీతులసి (పల్నాటి భారతం), ఉత్తమనాటిక రచయిత : ఆకెళ్ళ (రాణిరుద్రమ), ఉత్తమదర్శకుడు : నాయుడు గోపి (పల్నాటి భారతం), ఉత్తమ ద్వితీయ ప్రదర్శన : 'వాసవీ కన్యక' సవేరా ఆర్ట్స్ కడప, ఉత్తమ ప్రదర్శన, పల్నాటి భారతం, గంగోత్రి పెదకాకాని.

## సాంఘిక నాటకాలలో బహుమతులు

ప్రత్యేక జ్యూరీ అవార్డు 'నరావతారం' (నాటకం), ఉత్తమ మేకప్ : అడివిశంకరరావు (పరమాత్మా వ్యవస్థితః), ఉత్తమ లైటింగ్: (నరావతారం), ఉత్తమస్టేజి అలంకరణ : శేషగిరిరావు (రైలాగనిస్టేషన్), ఉత్తమ ప్రతినాయకుడు : వై. హర్షవర్ధన్ (అజమాయిషీ) ఉత్తమ బాలనటుడు : కె. శివనాగఫణి (నరావతారం), ఉత్తమ మహ్యానటుడు : గంగోత్రి సాయి (రైలాగనిస్టేషన్) ఉత్తమ సహాయనటుడు: భవాని ప్రసాద్ (నిశ్వబ్ధం), ఉత్తమ సంగీతం : టి. సాంబశివరావు & కె. చందు (మూడోపురుషార్థం), ఉత్తమ సంగీతం : టి. ఎస్.జయశ్రీ (మేధావులో నాటకం), ఉత్తమ నటుడు : నందగిరి నరసింహారావు (పరమాత్మా వ్యవస్థితః), ద్వితీయునాటక రచయిత, నందగిరి (పరమాత్మావ్యవస్థితః, ఉత్తమనాటక రచయిత : కాశీ విశ్వనాధ (ట్రెండ్ మారింది), ఉత్తమ దర్శకుడు : రాజ్ కుమార్ (నరావతారం), ద్వితీయ ఉత్తమ ప్రదర్శన : 'నిశ్శబ్దం' వంశీనిరంజన్ కళాకేంద్రం హైదరాబాద్, ఉత్తమ ప్రదర్శన 'పరమాత్మా వ్యవస్థితః' వి.టి.పి.ఎస్. కల్చరల్ అసోసియేషన్ ఇబ్రహీంపట్నం

## నాటికల విభాగంలో బహుమతులు

ప్రత్యేక జ్యూరీ అవార్డు : 'పుట్టింది ఎందుకో' (నాటిక), ఉత్తమ మేకప్ : సి. హెచ్. గణపతి (అనితెలుస్తుంది), ఉత్తమ లైటింగ్, కె.జి.రాంప్రసాద్ & సురభిశంకర్ (వేట), ఉత్తమ స్టేజి అలంకరణ : పి. శేషగిరి (అభయారణ్యం), ఉత్తమ ప్రతినాయకుడు : బండికట్లవరప్రసాద్ (అభయారణ్యం), ఉత్తమ బాలనటుడు : చి॥మునీర్ (నోట్‌దిన్ పాయింట్), ఉత్తమ హాస్యనటుడు : టి.వి. జయప్రకాష్ రెడ్డి (వేట), ఉత్తమ సహాయనటుడు : ఎం.వి. రమణ (మృగం), ఉత్తమ సంగీతం : థామస్ (మృగం), ఉత్తమనటి కేశిరెడ్డి రాజేశ్వరి (మృగం), ఉత్తమనటుడు : బి.పి. ప్రసాదరావు ('న'కుదీర్ఘమిస్తే), తృతీయ ఉత్తమ నాటికరచయిత : వల్లూరిశివప్రసాద్ (మిస్డ్‌కాల్), ఉత్తమ నాటక రచయిత ఎస్. కె. హుస్సేన్ (పుట్టింది ఎందుకో) ఉత్తమ దర్శకుడు : వి. రాంబాబు (మృగం), ద్వితీయ ఉత్తమ ప్రదర్శన : 'మృగం', కళాహారతి - తిరుమాలి, కాకినాడ, ఉత్తమ ప్రదర్శన: 'న' కుదీర్ఘమిస్తే' వంశీ నిరంజన్ కళాకేంద్రం హైదరాబాద్.

## తుది పోటీల న్యాయ నిర్ణేతలు

పద్య నాటకం : గేదెల రామారావు, బుఱ్ఱా సుబ్రమణ్య శాస్త్రి, కె.యస్. వీరరాఘవులు.
సాంఘిక నాటకం : సి. యస్. రావు, జీడిగుంట శ్రీరామచంద్రమూర్తి, కారుమూరి సీతారామయ్య
సాంఘీక నాటికలు : భానుప్రకాష్, డా॥ పి. బాలకోటయ్య, రాఘవాచారి.



తిరుపతి మున్సిపల్ ఛైర్మన్ శంకర్‌రెడ్డిని సత్కరిస్తున్న జి.ఆదిశేషగిరిరావు

# నాటక కళా చైతన్యాన్ని పెంపొందించిన నంది నాటకోత్సవం

గద్దె శ్రీనివాస రావు

సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన తిరుపతి పట్టణంలో నందినాటకోత్సవం జరగటం అక్కడ ప్రజల్లో నాటక కళాభిరుచి పెంపొందింపజేశాయి



నంది నాటకోత్సవాన్ని ప్రారంభిస్తున్న పీసపాటి నరసింహమూర్తి, చిత్రంలో కె.వి. రమణాచారి, ఎ.పి.వి.ఎన్.శర్మ, భూమన కరుణాకర్‌రెడ్డి, వెంకటరమణ, శంకర్‌రెడ్డి

జనవరి 16 నుండి 23 వరకు తిరుపతిలోని మహతి ఆడిటోరియంలో జరిగిన నంది నాటకోత్సవాలు తెలుగు నాటకానికి ఊపిరి పోశాయి.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చలనచిత్ర, టి.వి. & నాటక రంగ అభివృద్ధి సంస్థ, తిరుమల తిరుపతి దేవస్థానం సౌజన్యంతో నిర్వహించిన ఈ నంది నాటకోత్సవానికి ప్రారంభకులుగా సుప్రసిద్ధ పౌరాణిక నటులు పీసపాటి నరసింహామూర్తి మరోమారు విచ్చేసి నాటకోత్సవాలను ప్రారంభించారు.


### అపూర్వ రీతిలో స్వాగతం

గతంలో లానే ఈసారి కూడా నాటకోత్సవాన్ని ప్రారంభించడానికి విచ్చేసిన పీసపాటి నరసింహమూర్తికి అపూర్వ రీతిలో ఘన స్వాగతం లభించింది. తిరుపతి ఎం.ఎల్.ఎ. వెంకటరమణ, తుడా ఛైర్మన్ భూమనకరుణాకర రెడ్డి, తిరుపతి మున్సిపాలిటి ఛైర్మన్ శంకర రెడ్డి. ఎఫ్.డి.సి. మేనేజింగ్ డైరక్టర్ కె.వి. రమణాచారి మరెందరో కళాకారులు వారిని తోడ్కొని వచ్చారు. మేళ తాళాలు బాజా బజంత్రీలతో, పూల వర్షంలో తడుస్తూ సభా మండపానికి ఆయన విచ్చేశారు. తొలి 'నంది'ని ప్రారంభించిన ఆయనకి ఎనిమిదవ నంది నాటకోత్సవాన్ని ప్రారంభించే అవకాశం మరోమారు లభించింది.

### ప్రారంభం :

ఈ ప్రారంభోత్సవ సభకు ముఖ్య అతిధిగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి ఎన్. రఘువీరారెడ్డి, సభాధ్యక్షులుగా ఎ.పి.వి.ఎన్. శర్మ. గౌరవ అతిథులుగా ప్రభుత్వ చీఫ్ విప్ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి, జిల్లా పరిషత్ ఛైర్మన్ ఎమ్. రెడ్డమ్మ, శాసన సభ్యులు ఎమ్. వెంకటరమణ, తిరుపతి పట్టణ అభివృద్ధి సంస్థ ఛైర్మన్ బి. కరుణా కర్ రెడ్డి, ఎం.ఎల్.ఏలు డా॥ జి. కుతూహలమ్మ, ఎల్. లలితకుమారి, ఎఫ్.డి.సి. ఛైర్మన్ జి. ఆదిశేష గిరిరావు, చిత్తూరు జిల్లా కలెక్టర్ ఎస్.ఎస్. రావత్, ఎఫ్.డి.సి. మేనేజింగ్ డైరెక్టర్ కె.వి. రమణాచారి పాల్గొన్నారు.

నంది నాటక ఏర్పాట్లలో ఎక్కువ మంది స్థానికులకు అవకాశం కల్పించటం ఈ నంది నాటకోత్సవంలో జరిగింది. రెండు వేల సీటింగ్ కెపాసిటి ఉన్న మహతి ఆడి టోరియంలో మరమత్తులు ఏమిలేనప్పటికి కేవలం స్టేజికి సంభంధించిన లైటింగ్, సౌండ్, కర్టెన్స్ సివిల్ వర్క్స్ మాత్రమే ఉన్నాయి. మూడు నెలల నుండి అందుకు సంభందించిన ప్రణాళికలు రూపొందించి పని పూర్తి చేయించారు.



నంది నాటకోత్సవ ప్రారంభ దృశ్యం

తొలిరోజు తొలి ప్రదర్శన సామ్రాట్ అశోక్ పద్య నాటకం మైక్స్ పని చేయక ఎవర్నీ ఆకట్టుకోలేక పోయింది. అలానే వలస, ఏరువాక సాగాలి, వరవిక్రయం మైకులకు బలైపోయాయి. ఈ మైకుల సమస్య ఐదు రోజులు ఉండి ప్రేక్షకులు రసానుభూతిని కోల్పోయారు. ఈసారి నంది నాటకోత్సవం జరిగేటప్పుడు ట్రయిల్‌రన్స్ ఏర్పాటు చేయ్యాలనే కోరిక కళాకారుల నుండి బలంగా వినిపించింది. మైక్స్ తప్పించి మిగతా ఏర్పాట్లు గత నందిలో కంటే బాగున్నాయని కళాకారులు తెలియజేశారు. వసతి విషయంలో ఈసారి అందరి ప్రశంసలు అందుకున్నారు. నాటక సమాజాల వారికి అవసరమైనన్ని రూమ్స్ కేటాయించారు.

### కనిపించని కమిటీలు :

ఎక్కువ మంది స్థానికులతో ఏర్పాటు చేసిన కమిటీలు ఈ సారి నంది నాటకోత్సవంలో అంతగా కనిపించలేదు. తొలిరోజు, చివరి రోజు తప్పించి మిగతా రోజులలో కన్పించిన వారు తక్కువ.

నాటకోత్సవాలకి కమిటీల అవసరం చాల ఉంది. కమిటీలలో ఉన్నవారు అనుభవం ఉన్నవారైతేనే ప్రయోజనకరంగా ఉంటుంది. స్థానికులా! స్థానికేతరులా అనే భావం పక్కన పెట్టి విజయవంతమవడానికి మార్గం వెతకాలి.



సుప్రసిద్ధ రంగస్థల నటుడు పీసపాటి నరసింహ మూర్తికి ఘన స్వాగతం

ముఖ్యంగా స్టేజి కమిటి నుండి సమాజాలకు ఆశించినంత సహకారం లభించలేదు. స్థానిక కళాకారులలో కలిసి పని చేసే భావం కనిపించ లేదు.

## మైమరచిపోయిన తిరుపతి ప్రేక్షకులు:

మహతి గొప్ప ఆడిటోరియం అయినా గతంలో స్టేజి నాటకానికి అనుకూలంగా ఉండేది కాదు. నాటకం ప్రదర్శించాలంటే ప్రత్యేకమైన ఏర్పాట్లు చేసుకోవలసి వచ్చేది. పెద్ద స్టేజి మీద కట్టే చిన్న కర్టెన్స్‌లో నాటకాన్ని చూసే తిరుపతి ప్రేక్షకులు, విశాలమైన స్టేజి, అందులో సెట్స్, కళాకారుల అద్భుత రసపోషణ చూసి ముగ్ధులై పోయారు. సంఘటనలు మనముందు జరుగుతు న్నట్లుగా ఉన్నాయి. మేము ఇంతకు ముందు ఇలాంటి నాటకాలు చూళ్లేదని అనేక మంది ప్రేక్షకులు తెలియజేశారు. మొదటి మూడు రోజులు జనం పల్చగా ఉన్నప్పటికి మైకులు పని చేయక పోవడానికి టి.టి.డి. ఉద్యోగుల అవినీతి కారణమంటు బి.జె.పి. నాయకులు నినాదాలి వ్వవడం, వారిని పోలీసులు అరెస్ట్ చెయ్యడం, దానికి పత్రికలు బాగా ప్రచారం కల్పించడం, నంది నాటకోత్సవానికి బాగా ప్రచారం లభించింది. ఆ తరువాత రోజు నుండి రెండు వేల సీటింగ్ కెపాసిటీ ఉన్న మహతి ఆడిటోరి యం ప్రేక్షకులతో కిక్కిరిసి పోయింది. ప్రేక్షకులు సీట్స్ లేక సీట్ల మధ్య ఖాళీ స్థలంలో కూర్చొని నాటకాలను తిలకించారు. ప్రచారం బాగాచేసినప్పటికి తిరుపతి ప్రేక్షకుల్ని స్పందింప చేయడానికి సమయం తీసుకుంది.

నాటక ప్రదర్శ నల మధ్య ఉన్న విరామ సమయంలో గతించిన, ఇప్పటి ప్రముఖులైన కళా కారుల గురించి తెలియజేసే ప్రయత్నం చేశారు. కాని ముందుగా తయారవక పోవడం వలన ఒక పద్ధతి ప్రకారం లేక ఎవర్ని ఆకట్టుకోలేక పోయింది. తెలియజేసిన విషయాలలో అనేక తప్పులు దొర్లాయి ఈ తప్పులకు పరాకాష్ట ఎన్టీఆర్ అవార్డ్ గ్రహీత పేరు ఎనౌన్స్ చేసేటప్పుడు దుగ్గిరాల సోమశేఖరంగా ప్రకటించారు. అభినయ వారికి దుగ్గిరాల సోమశేఖరం కాదు సోమేశ్వరరావు అని చెప్పటంతో తిరిగి సోమేశ్వరరావుగా ప్రకటించారు.

## కదలివచ్చిన కళా హృదయులు:

నంది నాటకోత్సవాలు జరుగుతున్న రోజులలో తమకు సమయం దొరికినప్పుడల్లా నాటక ప్రదర్శనలను తిలకించడానికి తిరుమల తిరుపతి దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎ.పి.వి.ఎన్. శర్మ, జాయింట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నంది వెలుగు ముక్తేశ్వరరావులు విచ్చేసి ప్రదర్శనలు చూసి తమ కళాభిరుచి చాటుకు న్నారు.

### ముగింపు


కళాకారు లు ఎంతో ఉత్కంఠతో ఎదురు చూస్తున్న సమయం రానే వచ్చింది 24వ తేదీ ఉదయం 11 గంటలకు మహతి ఆడిటోరియం కళా కారులు, ప్రేక్షకులతో కిక్కిరిసి పోయింది. ఎలాంటి నాటక ప్రదర్శన లేకపోయినా నంది బహుమతి విజేతల్ని చూడటానికి అనేక మంది తిరుపతి ప్రేక్షకులు తరలి వచ్చారు.

ఓంకారనాధంతో మొదలై ఏడు తెరలు తొలగి ఏడుకొండల వాడ్ని దర్శించిన కళాకారులు భక్తి భావంతో ఓలలాడారు. ఆ కాసేపు తిరుమల సందర్శించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంద్ర మంత్రి దాసరి నారాయణ రావు పాల్గొన్నారు. గౌరవ అతిథిగా రాష్ట్ర సాంస్కృతిక శాఖమంత్రి ఎం. సత్యనారాయణ రావు, తిరుపతి ఎం.ఎల్.ఎ. వెంకటరమణ, తిరుపతి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఛైర్మన్ భూమన కరుణాకరరెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ శంకరరెడ్డి, ఫిల్మ్ టి.వి. & థియేటర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ జి. ఆదిశేషగిరి రావు, ఎఫ్.డి.సి. మేనేజింగ్ డైరక్టర్ కె.వి. రమణాచారి, జిల్లా కలెక్టర్ రావత్, జిల్లా ఎస్.పి., జిల్లా ఎం.ఎల్.ఎలు పాల్గొనిన ఈ సభలో నాటక రంగంలో విశిష్ట సేవలందించిన వారికి ప్రతి సంవత్సరం అందజేస్తున్న 'ఎన్టీఆర్ రంగస్థల పురస్కారం' ఈసారి నాటక ప్రముఖులు, రసరంజని వ్యవస్థాపకుల్లో ఒకరైన దుగ్గిరాల సోమేశ్వరరావుకు అందజేశారు. ఎభై ఏళ్లకు పైబడి నాటక రంగంలో ఆయన కృషి చేస్తున్నారు.

ఉత్సాహ భరిత వాతావరణంలో జరిగిన ఈ వేడుకలు కళాకారుల్లో కొందరికి ఉత్సాహాన్ని నింపితే, మరి కొందరు నిరుత్సాహ పడ్డారు. ఏది ఏమైనా ఇవ్వన్నీ కూడా సహజమే కాబట్టి మరలా వచ్చే 'నంది' కోసం ఎదురు చూద్దాం.

❊ ❊ ❊



తిరుపతిలో కళా హృదయులు ఎం.ఎల్.ఎ. వెంకట రమణ, తుడా ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ శంకర్ రెడ్డి

# 'నంది' సాంఘిక నాటకాలు, నాటికలపై సమీక్ష

## గుండె తలుపు తట్టని సాంఘిక నాటకాలు

గండవరం సుబ్బరామి రెడ్డి

జనవరి 16 నుంచి 24 వరకు తిరుపతి మహతీ ఆడిటోరియంలో జరిగిన నంది నాటకోత్సవాలలో మొత్తం 10 సాంఘిక నాటకాలు ప్రదర్శితమయ్యాయి. వాటిలో 6 నాటకాలు సగటు స్థాయిలో ఉన్నా మిగిలిన నాలుగూ మరీ నాశిరకంగా ఉన్నాయి. ప్రదర్శనే కాదు; రచన కూడా అంతంత మాత్రమే. మన రాష్ట్రంలో సాంఘిక నాటక రచన పట్ల రచయితలు అంతగా శ్రద్ధ చూపడం లేదన్నది స్పష్టం. ఎక్కువ మంది రచయితలు నాటికల వైపే మొగ్గు చూపటం జరుగుతోంది. సంవత్సరం పొడుగునా నాటికలు ప్రదర్శించడానికి ఉన్న అవకాశాలు నాటకాలకు లేకపోవటం, వేదికలు అత్యల్పం కావటం నాటక రచన పరిపుష్టం కాకపోవడానికి ముఖ్య కారణం కావచ్చు. కేవలం నంది నాటకోత్సవాల కోసమే మొక్కుబడి తంతుగా తయారవుతున్నాయి. వాటిలో నాణ్యత, నాటకీయత కొరవడుతూ ఉంది. ఈ పరిస్థితి మారాలి.



'పరమాత్మ వ్యవస్థితః'లో ఒక దృశ్యం

ఇక ఇప్పటి నాటకోత్సవాలలో ప్రదర్శించిన నాటకాలను పరిశీలిద్దాం.

### పరమాత్మావ్యవస్థితః

**రచన : నందగిరి, దర్శకత్వం : డా॥ వి. బ్రహ్మానందం, సమర్పణ : వి.టి.పి.యస్. కల్చరల్ అసోసియేషన్, ఇబ్రహీం పట్నం.** మతసామరస్యం ఈ నాటకానికి ప్రాణభూతమైన అంశం గ్రామీణ జీవితాన్ని నేపథ్యంగా తీసుకుని, మత భేదాల మూలంగా ఉత్పన్నమయ్యే సమస్యల తీవ్రతను ఆవిష్కరించాలనే ప్రయత్నం జరిగినట్టు ఈ నాటకంలోని సన్నివేశాల కూర్పు స్పష్టం చేస్తుంది. ఆంధ్రప్రదేశ్ కు సంబంధించి నంత వరకు మత ద్వేషాలు, మతం పేరుతో కోట్లాటలు, ఘర్షణలు, హత్యలు యిత్యాది వన్నీ పెద్ద పెద్ద పట్టణాలకు, నగరాలకే (ఇంకా ఖచ్చితంగా చెప్పాలంటే జంటనగ రాలకు) పరిమితమై ఉన్నాయి. కాని పల్లె ప్రాంతాలలో ఆ వాతావరణం లేదు. పల్లెటూళ్ళలో ముస్లిమ్, క్రైస్తవ కుటుంబాలు అయిదారుకి మించి ఉండవు. ఎవరి దేవుళ్లని వారు పూజించుకొంటూ, ఎవరి బ్రతుకు వాళ్లు బ్రతుకుతుంటారు. మత సంబంధమైన కక్షలను కార్పణ్యాలను అక్కడ తావే లేదు. ఒకవేళ ఏదైనా చిన్న సంఘటన జరిగినా గ్రామ పెద్దలు ఆ సమస్యను మొగ్గలోనే త్రుంచేయటం జరుగుతూ వుటుంది. మరో విశేషం కూడా ఉంది మసీదు, చర్చి కట్టుకోవాలంటే గ్రామస్తులు విరాళాలు యిచ్చే సందర్భాలు కూడా ఉంటాయి. అలాంటప్పుడు ఓ గ్రామంలో క్రైస్తవులకు హిందువులకు మధ్య చిచ్చు రేగినట్టు నాటకాన్ని నడిపించటం – ఊహాజనితమైన సమస్యను భూతద్దంలో పెట్టి చూపించినట్టు అసహజంగా, వాస్తవానికి ఆమడదూరంలో ఉంది ఇతివృత్త నిర్మాణం!



'పరమాత్మ వ్యవస్థితః'లో నందగిరి తదితరులు

ప్రధాన ఇతి వృత్తానికి అనుషంగికంగా శంకరశాస్త్రి కూతురు, వెంకటాచార్యుల కొడుకు ప్రేమ వ్యవహారం ఉంది త్రిమతాచార్యుల సిద్ధాంతాలను చెప్పి వాళ్లిద్దరినీ ఒకటి చేస్తారు రామాచార్యులు శైవులకు, వైష్ణవులకూ ఉన్న అంతరం, వైషమ్యం – ఒక నాటి కథ. దాన్నిప్పుడు మనం నేటి సమాజాన్ని కూకటి వేళ్లతో పెళ్ళగిస్తున్న భయంకర సమస్యలాగా ఊహించుకోవలసిన అవసరం ఉందా?

ఇలా ఈ నాటకానికి మౌలికంగా పటిష్టమైన పునాది లేదనేది స్పష్టమౌతోంది. పాత్ర చిత్రణ కూడా మూసపద్ధతిలో సాగింది. పాత నాటకాల్లో గ్రామ మునసబు, భూస్వామి, పూజారి, రౌడి రంగడు, ఆదర్శ యువకుడు, అతనిని ఆరాధించే ప్రియురాలు, బడిపంతులు, తాగుబోతు, సబ్ ఇన్‌స్పెక్టర్ వంటి మూస (Stock Characters) పాత్రలు విధిగా ఉండేవి. ఈ నాటకంలో కూడా దాదాపు అలాంటి పాత్రలు ఉండటం యాదృచ్ఛికం కావచ్చునేమో కాని స్వరూప స్వభావాల్లో పెద్ద తేడా లేదు.

కొండమీద ఒకవైపు ఆలయం, మరోవైపు చర్చి, ఉన్నటు చేసిన రంగాలంకరణ నాటకంలో ఒక హైలైట్. పూజారి రామాచార్యులు ఈ నాటకంలో ప్రధాన పాత్ర ఆద్యంతమూ శాంత రసాన్ని పోషిస్తూ Routine Type లో



'పరమాత్మా వ్యవస్థితః'లో ఒక రసవత్తరమైన దృశ్యం

సాగిపోయాడు. హావభావ ప్రదర్శనలో వైవిధ్యం కనబడలేదు. రామాచార్యుల పాత్రధారి వాచికాభినయం చెప్పుకోదగిన స్థాయిలో ఉంది. అదే ఆ పాత్ర ధారి Asset. నటనలో Ease లేదు. నాటకం చూస్తుంటే రామాచార్యుల స్థానంలో చింతామణిలో బిల్వమంగళుడు లేదా విప్రనారాయణలో విప్రనారాయణుడు గుర్తుకొస్తారు. ఆగ్రామ ప్రెసిడెంటుకు ఎవరి మీద కోపం, ఎందుకు కోపం అనే విషయం స్పష్టం కాలేదు. జయరాజు కృష్ణల ప్రేమకథ, వారిని సాకుగా చూపి మత కలహాలు రేపాలని విలన్ ప్రయత్నించటం సమర్థనీయంగా లేదు. చర్చిని పడగొట్టాలని జనాన్ని పోగుచేయడం, రామాచార్యులు ఆ ఘర్షణలో గాయపడటం అన్నీ అతికించినట్టుగా, కేవలం క్లైమాక్స్ కోసం ప్రయాసపడినట్లు స్ఫురిస్తాయి.

కోటేసు, నాగులు, పండించిన హాస్యం, కృష్ణ రాజుల ప్రేమ ఘట్టాలు, హృద్యంగా సాగిన కోలాట బృందం వారి విన్యాసం, రామా చార్యుల వాచికం, హితోక్తులు – అన్నిటి కన్నా కళాకారుడు సమిష్టి కృషి నాటక విజయానికి తోడ్పడి సత్ఫలితాన్నిచ్చింది. ప్రదర్శన ఎక్కడా విసుగుపుట్టించలేదు. అదీ ప్లస్ పాయింటే. ఏది ఏమైనా ఈ ప్రదర్శన Old wine in a new boule అని చెప్పక తప్పదు. అన్నట్టు – తెలుగునాటకానికి సంస్కృత నామధేయం అవసరమా?

## ఆలోచనకు ఆస్కారం ఇచ్చిన నాటికలు

ప్రాథమిక పరి శీలనలో 70 నాటికలు పోటికి నిలచాయి. వాటిలో 12 నాటికలను తుది పోటీలకు ఎంపిక చేయటం జరిగింది. ఇవే ఆనాటికలు: స్యోట్ దిస్ పాయింట్, పుట్టింది ఎందుకో, యమా! అయాంసారీ! శాంతి యుద్ధం, అని తెలుస్తోంది, అభయారణ్యం, వేట, 'స'కు దీర్ఘమిస్తే, మిస్డ్‌కాల్, ఏరువాక సాగాలి, మృగం, పరిష్వంగం

ఈ నాటికలన్నీ నంది నాటకోత్సవాలలో ప్రదర్శిత మయ్యాయి. 12 నాటికలలో 3 నాటికలు మాత్రం ప్రజాదరణ పొందలేక పోయాయని నాటక ప్రముఖుల అభిప్రాయం. వాటిని ఇప్పుడు పరిశీలిద్దాం.

## ఏరువాక సాగాలి

**రచన : వల్లూరు శివప్రసాద్, దర్శకత్వం : గంగోత్రి సాయి, సమర్పణ : అరవింద ఆర్ట్స్ – తాడేపల్లి**

నంది నాటకోత్సవాలలో ప్రదర్శించబడిన మొదటి నాటిక ఇది. మైక్ సిస్టమ్ సరిగాలేనందువల్ల అటు ప్రదర్శకులను, యిటు ప్రేక్షకులను ఈ ప్రదర్శన నిరాశపరచింది. పాత్రధారులు ఏం మాట్లాడుతున్నారో స్పష్టంగా వినబడక పోయినా సన్నివేశాల ఆధారంగా నాటికను ఎంతో కొంత ఆస్వాదించగలిగారు ప్రేక్షకులు.



'ఏరువాక సాగాలి'లో గంగోత్రి సాయి తదితరులు

రోజురోజుకు దయనీయంగా మారుతున్న రైతు జీవితంలోని కష్టాలను కన్నీళ్లను రచయిత కరుణ రసార్ద్రంగా చిత్రించారు. ఈ నాటికలో సకాలంలో వానలు కురవక, సాగునీరందక, పంటలు పండక, పండిన పంటలకు గిట్టుబాటుధర పలకక, అప్పుల పాలై రైతాంగం సంక్షోభంలో పడుతోంది. గిట్టుబాటు కాని వ్యవసాయ రంగాన్ని నమ్ముకోలేక, బ్రతుకు తెరువుకోసం ప్రత్యామ్నాయ మార్గాలను వెతుక్కుంటూ రైతు పట్టణాల దారి పడుతున్నప్పుడు, కాయలో, పండ్లో, గింజలో పండించి అమ్ముకొని బ్రతకాల్సిన రైతు, ఒంట్లో అవయవాలను అమ్ముకొని బ్రతకాల్సిన చెడ్డ రోజులు దాపరిస్తున్నపుడు రైతు ఆస్తిత్వమే ప్రశ్నార్థక మౌతుందని, ఆ విషమ పరిస్థితుల్ని అధిగమించే మార్గం చూడాలని ఉద్బోధించారు నాటక కర్త. చిగుళ్ళు ఎంత తిన్నా, మళ్ళీ మళ్ళీ పుట్టుకొస్తూనే ఉంటాయి. కాని మొదళ్ళు తినే దాకా వస్తే మొక్క ఉండదు. పాడి పంటలుండవ్, రైతుండడు. చివరకు ఈ రాజ్యమే ఉండదు అని భవిష్యత్తులో వ్యవసాయ రంగపు భయంకర రూపాన్ని గంట నాటికలో బలంగా చెప్పగలిగారు రచయిత.

పల్లెటూరి వాతావరణాన్ని ప్రతిఫలింపజేస్తూ రైతు బసవయ్య ఇంటికి చక్కని రంగాలంకారణ కూర్చారు. ఆ ఇంట్లో వ్యక్తుల వస్త్రధారణగాని, వాడే వస్తువులు గాని మధ్య తరగతి జీవితాన్ని ప్రతిబింబించేవిగా ఉండేటట్లు దర్శకుడు జాగ్రత్తలు తీసుకొన్నారు.

ఏడు పాత్రలతో నడచిన ఈ నాటికలో

సంఘటనల రూపంలో చెప్పదలచుకొన్న కావ్యార్థాన్ని నిండుగా ఆవిష్కరించగలిగారు. ప్రదర్శకులు. అప్పుల బాధతో వేగిపోతున్న బసవయ్య సహనం కోల్పోకుండా సంయమనంతో వ్యవహరించే తీరు ప్రేక్షకుల్ని బాగా ఆకట్టుకొంది.

superb అనిపించింది. సమిష్టి కృషితో ఈ నాటిక రక్తి కట్టింది.

## నోట్ దిస్ పాయింట్

**రచన : శ్రీశైల చందన దర్శకత్వం : యస్.యమ్. భాషా, సమర్పణ : కల్పనా కళానికేతన్, నరసరావు పేట.**



'నోట్ దిస్ పాయింట్'లో బాల కళాకారులు

ఆకలి మనిషి చేత ఎన్నో దుష్కార్యాలు చేయిస్తుంది. ఆకలికి తట్టుకోలేక అనుచిత కార్యాలు చేస్తున్నారు. దానికి పరిస్థితుల ప్రాబల్యమే ప్రబల కారణం. మన సమాజంలో కోట్లాది మంది అన్నార్తులు, అనాధలు ఉన్నారు. ఒక అనాధను చేరదీసి చేయూతనిస్తే అతను ప్రయోజకుడైన పౌరుడుగా పరివర్తన చెందుతాడు. అలా కాదని వదిలేస్తే అతనే సంఘానికి చీడ పురుగులా తయారై ఘోరాలు చేస్తాడు – కనుక అనాధలను ఆదరించి వారిని ప్రయోజకుల్ని చేయటం మనధర్మంగా పాటించాలని 'నోట్ దిస్ పాయింట్' నాటిక మనలోని మనిషిని మేల్కొల్పే ప్రయత్నం చేస్తుంది.

ఆవేశంలో అరవడం లేదా బక్కెట్లకొద్దీ కన్నీరు గార్చి ప్రేక్షకుల్ని అదరగొట్టడం వంటి మామూలు నటనారీతులకు భిన్నంగా, సాగర గాంభీర్యంతో బసవయ్య పాత్రధారి తన నటనా సామర్థ్యాన్ని ప్రదర్శించారు. సాత్వికాభినయంతో సన్నివేశాల్ని పండించారు. అతని భార్య సీతమ్మ భర్తకు ఏ మాత్రం తీసిపోకుండా నటనా వైవిధ్యాన్ని దృగ్గోచరం చేసింది. భర్తతో వినయంగా మాట్లాడటం, కొడుకును కఠినంగా మందలించటం, కిడ్నీవ్యవహారంలో ప్రధానపాత్ర వహించిన రామారావును కసితీరా తిట్టడం తదితర సన్నివేశాలలోను సహజత్వం ఉట్టిపడేలా నటించింది సీతమ్మ పాత్రధారిణి. వ్యవసాయాన్ని నమ్ముకుంటే ఉన్న పొలాన్ని అమ్ముకుంటూ పోవడం తప్ప యింకేమి మిగలదనీ, వేరే మార్గం చూడక తప్పదని వాదించే కొడుకు పరిస్థితుల ప్రాబల్యానికి కిడ్నీ అమ్ముకొని అప్పులు తీర్చిన తండ్రిని చూసి burst అయిపోయేచివరి సన్నివేశంలో అద్భుతంగా నటించి ప్రేక్షకుల కంట తడి పెట్టించాడు. ఋణదాతలుగా బసవయ్యను పీడించే రామారావు చలమయ్యలు ఆసక్తినీ, హాస్యాన్ని ప్రోదిచేశారు ఎప్పుడొచ్చినా మూడు డైలగులు చెప్పే అల్లుడు పాత్ర Simple and

20 మంది నటీనటులతో, 10 మంది సాంకేతిక నిపుణులతో నడచిన ఈ నాటిక అత్యంత గాంభీర్యాన్ని పులుముకొని ఆసక్తిని ప్రోది చేస్తూ, ఆలోచనాత్మకంగా సాగింది. రిటైర్డ్ జడ్జి బాజీరావు, అతని భార్య శారదాంబ ఎంతో హుందాగా నటించారు. ఈ కథ సముద్రపు ఒడ్డు, జడ్జి గారి బంగళా, కోర్టు – ఈ మూడు ప్రదేశాల్లో జరుగుతుంది. ఘటనా స్థలాలను స్థూలంగా వివరించే దృశ్య బంధనిర్మాణం అతి సహజంగా ఉంది. బీచ్‌లో అనాధ పిల్లలు ఆడుకొనే దృశ్యం, నేపధ్య గానం సహాయంతో, హృద్యంగా చూపించాడు దర్శకుడు. పిల్లల చేత ఆ సీన్‌లో తనకు కావలసిన ఎఫెక్ట్ తీసుకు రావటం దర్శకత్వంలో ప్రత్యేకంగా చెప్పుకోదగిన విశిష్టాంశం. పాత్రల కదలికలు అర్థవంతంగా ఉండటం సంభాషణల్లో హెచ్చు తగ్గులు పాటించడం, ప్రతిమాటా స్పష్టంగా ఉచ్చరించేలా జాగ్రత్తలు తీసుకోవటం మొదలైన అంశాలు సాధనలోని క్రమశిక్షణను వ్యక్తీకరిస్తాయి.



'నోట్ దిస్ పాయింట్'లో ఎస్.ఎం. భాషా, లక్ష్మి

న్యాయస్థానంలో బాజీరావు కొడుకు ముద్దాయి వైపు వకల్తా తీసుకొని వాదించేటప్పుడు జరిగిన కథను ఫ్లాష్ బ్యాక్ పద్ధతిలో వివరించటం కథనంలో కొత్త మెరుపు, కొత్త మలుపు తెచ్చి పెట్టింది.

కోర్టు సీన్లో చర్విత చర్వణంగా చెప్పిందే వివిధ పాత్రల చేత చెప్పించి విసుగు పుట్టించే ధోరణికి భిన్నంగా, కోర్టు పద్ధతుల్ని పాటిస్తూనే, ముఖ్యాంశాల మీద దృష్టి నిలిపి, వాటినే క్లుప్తంగా, బలంగా ప్రాజెక్టు చెయ్యటం ప్రశంసనీయంగా ఉంది. చిన్న తనంలో సుధామ పాత్రలో నటించిన చి॥ మునీర్‌లోని ఇన్‌వాల్వ్‌మెంట్ ప్రేక్షకుల్ని అబ్బుర పరచింది.

నాటిక సందేశాన్ని వివరించడానికి ఒక వ్యక్తిని ప్రత్యేకంగా వినియోగించకుండా, ప్రదర్శన తిలకిస్తున్న ప్రేక్షకులకు తమ కర్తవ్యం ఏమిటో బోధపడేలా సన్నివేశాల ద్వారా చెప్ప గలిగింది ఈ నాటికా ప్రదర్శన. జనామోదం పొందిన నాటికలలో 'నోట్ దిస్ పాయింట్' ఎన్నదగిన నాటిక.

**(ఇంకా ఉంది)**

# నంది నాటకోత్సవం 2005లో ప్రదర్శించిన పద్య నాటకాలపై సమీక్ష

గేదెల రామారావు

**పరిచయం :**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చలనచిత్ర, టి.వి., మరియు నాటకరంగ అభివృద్ధి సంస్థ, ఆధ్వర్యంలో 2006 జనవరి 16 నుండి 24 వరకు తిరుపతిలో జరిగిన 8వ నంది నాటకోత్సవాలలో ప్రదర్శించిన పద్యనాటకాలకు జ్యూరీ సభ్యులుగా వ్యవహరించిన ముగ్గురిలో నేనొకణ్ణి.



'సామ్రాట్ అశోక'లో ఒక దృశ్యం

'అభినయ' కోరికపై; ఈ పద్యనాటకాలపై సమీక్ష వ్రాస్తున్నాను. ఈ సమీక్ష : న్యాయ నిర్ణేత దృక్కోణంలో చేసింది. ప్రదర్శనకు సంబంధించిన ఈ క్రింది –

**పరిశీలనాంశాలు :**

**1. రచన :** ఇతి వృత్తం, కథ,కథనం, రంగవిభజన, సన్నివేశాల రూప కల్పన, నాటకీయత, పాత్రల చిత్రణ, సంభాషణలు, భాష, శైలి, క్లుప్తత, చతురుక్తి, క్లేష, ధ్వని, పద్యరచన, ఛందోరీతులు, ఎలా ఉన్నాయి? పాత్రల వర్గీకరణ ఎలా వుంది? నిర్దేశించిన ఉత్తమ నటుడు/నటి మొ॥ బహుమతులకు అర్హమైన పాత్రలున్నాయా? (ఏ పాత్రకూ ప్రాధాన్యత లేని, సరియైన పంపకంలేని, పేలవంగా తేలిపోతూ, కేవలం కథను నడపడానికే ఉద్దేశించిన బహుపాత్రలుంటే. వ్యక్తిగత బహుమతులు రావు. తద్వారా ప్రదర్శనా నిలవదు).

**2. పాత్రధారుల అమరిక :** ఆయా ప్రాతలకు సరిపడిన శరీన సౌష్టవం, ఎత్తు, రూపం, వయసు, కంఠశ్రావ్యత, సంగీత, లయ జ్ఞానం కలిగిన పాత్ర ధారుల ఎంపిక చేశారా? మాకు దొరికింది వీరే అనే రాజీ ధోరణిలో సరిపెట్టుకున్నారా?

**3. నటన :** చతుర్విధ నటనాస్థాయి ప్రతి పాత్ర ధారులలో ఎలా వుంది?

**(ఏ) అంగికం :** పాత్ర స్వభావానికి అనువైన అంగ విశేషాలు, కదలికలు, గతి విన్యాసాలు, భంగిమలు, విలక్షణ రీతులు, ప్రవేశ నిష్క్రమణలు, రంగస్థల కార్య కలాపములు వగైరా.

**(బి) వాచికం :** స్పష్టమైన ఉచ్ఛారణ, శ్రావ్యత, స్వరదోళన, స్వర ప్రబలత, స్థాయి, ఒత్తులు సరియైన చోటనే పలకడం, సంభాషణలూ (మైకులు లేని నాటికాలంలో మాదిరి) హద్దుమ స్థాయిలో (మైకు దగ్గరకు వచ్చిమరీ) పలకడం వగైరా.

**(సి) సాత్వికం :** స్పందన, ప్రతిస్పందన, సంఘటనకూ, సన్నివేశానికీ, సంభాషణకూ తగిన భావాలను. ఉదా: హాసం – పరిహాసం – వ్యంగ్యం – క్రోధం – కౌటిల్యం – ఆగ్రహం – అహం – లాలిత్యం – ఉత్సాహం – భయం – విస్మయం – జుగుప్స వగైరాలు ముఖంలో చూపగలగటం.

**(డి) ఆహార్యం :** స్వభావము, కాలము, వృత్తి, జాతి, మతము, సమాజము, ప్రాంతము, దేశము మొదలైన వాటికి అణుగుణంగా కట్టు–బొట్టు–జుట్టు మొ॥ వేషరచన, దుస్తులు, ఆభరణాలు, ఆయుధాలు ఇత్యాదులు స్వాభావికంగా ఉపయోగించ గలిగారా?

వీటితో బాటు పద్య నాటకానికి పాత్రధారి కంఠస్వరం చాలా ముఖ్యం. అదో అదనపు అర్హత. అది భగవంతుడిచ్చిన వరం. స్వరం, స్థాయి, శృతి, లయ, వగైరాలపై పరిణతి, శ్రావ్యమైన గమకాలు సులభంగా పలికించడం, కమ్మని రాగాలాపన, ఎన్నిరాగాలు పాడగలిగేరు? అలాంటి పాటకులు పద్య నాటకంలో ఎందరున్నారు?

**4. సంగీతం :** పద్య నాటకానికి సంగీతం కూడా ప్రధానాంశమే. నలుగురు లేక ఐదుగురు పాత్రధారుల చేత కందాలో, గీతాలో, ఆటవెలదులో పాడిపాడిగా మోహన, మధ్యమావతి, హిందోళం లాంటి రాగాలలో అలా అలా కవితా గోష్టిలో చదివినట్టు చదివించేసి ఇదే పద్యనాటకమంటే ఎలా? నాటకంలో ఎన్ని పద్యాలున్నాయి? ఎన్ని రాగాలు ఉపయోగించారు? ఆ రాగాల శైలి సంప్రదాయ పద్యనాటకానికి చెందినదా? లలిత ఫక్కీకి చెందినదా? పూర్వ నటగాయకుల బాణీలను యధాతథంగా అనుకరించారా? స్వయంగా బాణీ కూర్చుకున్నారా? నటీనటుల గాత్రధర్మానికి అనుగుణమైన బాణీ కూర్చారా? లేక ఈ రాగం ఇలాగే పాడాలి. పాడ గలిగితే పాడు. లేకపోతే ఏడు అన్నట్టున్నాయా? సినిమా బాణీలు అనుకరించారా? నేపథ్య వాయిద్య



'సామ్రాట్ అశోక'లో ఒక దృశ్యం



'సామ్రాట్ అశోక'లో ఒక దృశ్యం

సంగీతమెలా వుంది? పద్యాలకు, పాటలకు Interinde బిట్స్ ఎలా కూర్చారు? సన్నివేశాలకు, సంభాషణలకు రసస్ఫోరకమైన రాగాలను కూర్చారా? మొదలైనవి.

**5. రంగాలంకరణ :** కథకు సన్నివేశానికి తగిన రంగాలంకరణ చేశారా? కావలసిన వస్తు సామగ్రిని చూపించారా? లేక నిర్వాహకులు ఏర్పాటు చేసిన కనీస తెరలతోనే కాలంగడి పేశారా?

**6. రంగ దీపనం :** దృశ్యం స్పష్టంగాను, అర్థవంతంగాను, ఎఫెక్టివ్‌గాను కనిపించడానికి లైటింగ్ ఎలా ఉపయోగించారు? (కొన్ని నాటకాలలో దృశ్యాలన్నీ డిమ్‌లైట్‌తో ప్రారంభించి ఆ తరువాత ఎప్పుడో పూర్తి లైట్లు వేసేవారు. ఆపై చీటికి మాటికి రంగులు మార్చడం స్పాట్‌లైట్ వేస్తుండటం అనవసరంగా చేశారు.)

**7. స్పెషల్ ఎఫెక్ట్స్ :** నారదుని; పై నుండి కిందికి తాళ్లతో కట్టదించడం, చక్రాలపీటపై నిల్చోబెట్టి, తూగిపోతుండ లాగడం, ప్రవేశ, నిష్క్రమణలకు, చివరకు ఓ పాత్ర పడి చనిపోవడానికి బాంబులు పేల్చడం, ఆ పొగకు ఆడిటోరియం ఊపిరాడక ఉక్కిరి బిక్కిరి కావడం, పూర్ణచంద్రబింబాన్ని, ఏడున్నర అడుగుల ఎత్తులో వేలాడదీసి, ఎంతసేపైనా, చివరకు ఓ పాత్ర 'అర్ధరాత్రి అయింది' అని చెప్పినా ఆ పూర్ణచంద్రుడు కదలక పోవడం (పూర్ణచంద్రుడు అర్ధరాత్రి అయినా 7 అడుగుల ఎత్తులోనే ఉంటాడా?) సూర్యోదయం, సూర్యాస్థమయం (తూర్పుపడమర) ఒకే దిశలో (తెరపై) చూపడం, మొదలైనవి ఎఫెక్టులా? డిఫెక్టులా? అవి చూపక పోతే ప్రదర్శనకు నష్టమా?

**8. టెక్నిక్ శిల్పం :** సూటిగా చెప్ప గలిగిన కథను కూడా ముక్కలు చేసి అనవసరంగా వెనక ముందు ఫ్లాష్ బ్యాక్‌లతో గజిబిడి గందరగోళం చేయడం, ప్రతిదృశ్యం చివరలో పాత్రల్ని నిశ్చలంగా నిలిపి పాటలో మాటలో చెప్పడం, లైటింగ్ అటూఇటూ తారుమారై రసాభాసం రావడం.

**9. దర్శకత్వం :** పైన పేర్కొన్న అంశాలన్నీ సక్రమంగా చూడటమే గాక, Action, Reaction, Dialogue rendering, articulation, audibility, mood, characterisation, analysis, conflict, contrast, dramatisation, effect, emotional expression, improvisation, logic, movements, perfection, entrances and exists, scenic design, blocking, grouping utilisation of set props, stage business, stage management, back stage crew, run, climax, conclusion, total effect, purpose of production ఇత్యాదులను కూడా ప్రతిభావంతంగా పర్యవేక్షించే సూత్ర ధారుడు దర్శకుడు, ఆదర్శకుడు ఎంత వరకు కృతకృత్యుడయ్యాడు?

ఈ పై విభాగాలన్నీ సూక్ష్మం గా చూసి, తులనాత్మక పరిశీలన ద్వారా గుణ దోషాలను విశ్లేషించి, ఏరివేత పద్ధతి ద్వారా, ఉన్న పది నాటకాల్లో రెండింటిని ఉత్తమ ప్రథమ, ద్వితీయ ప్రదర్శనలుగాను, అలాగే అన్ని నాటకాల్లోను వ్యక్తిగత బహుమతులను ఎంపిక చేసే గురుతర బాధ్యత జ్యూరీ సభ్యులది. ఆ బాధ్యతను నిజాయితీగా నిష్పక్షపాతంగా నిర్వర్తించాము. అయినా, జడ్జిమెంటు సరిగా లేదని (బహుమతి రానివారు) తమకు అన్యాయం జరిగిందని అనడం బాధాకరం. ఈ విమర్శ; నాటి (1913/14) నుండి నేటి వరకు పరిపాటే. న్యాయ నిర్ణేతగా వ్యవహరిస్తున్న నా ఈ పాతికేళ్లకు పైబడిన అనుభవంలో వింటున్న పాతపాటే.

ప్రదర్శించిన పది నాటకాలకూ ఉత్తమ ప్రదర్శన బహుమతులు ఇవ్వడానికి అక్కడున్న బహుమతులు రెండే. మిగిలిన ఎనిమిది సమాజాలూ తమకు అన్యాయం జరిగిందని అంటే ఎలా? ఎవరికి వారు తమ ప్రదర్శనే సర్వోత్తమ మని అనుకోవడంలో తప్పులేదు. కాని వారికి రానంత మాత్రాన ఎందుకు రాలేదని ఆత్మ పరిశీలన చేసుకోవడం మాని, ఆత్మ శ్లాఘం, పరనింద చేసుకోవడం, చేయడం క్రీడాస్ఫూర్తి అనిపించుకోదు. సముచితమూ కాదు.

## సామ్రాట్ అశోక

**ప్రదర్శకులు : శ్రీ విజయవాణి కళాసమితి & సి.వి.ఎస్. కల్చరల్ వింగ్, ఒంగోలు. రచన : తరిగోపుల కోటేశ్వరరావు, ఆహార్యం : ప్రసాదు, సైట్స్ : కె. రవికిశోర్, దర్శకత్వం – సంగీతం : సి.వి. శివప్రసాద్**

**కథ :** రాజ్యరక్షణ కాంక్షతో అశోకుడు, కవిశేఖరుని వీరగేయాలద్వారా తన సైన్యాన్ని, ఉత్సాహ, ఉద్రేకాలతో ఓలలాడింపజేస్తూ ఉజ్వలంగా వెలుగొందుచుండును. కవిశేఖరుని భార్య మరణించుటచే అతడు వింగాద గీతాలాలపించ గానే అవి విన్న సైన్యం, నీరస నిర్వేదంలో తేలియాడుతుంది.



'సామ్రాట్ అశోక'లో ఒక దృశ్యం



'సామ్రాట్ అశోక'లో ఒక దృశ్యం

కవిశేఖరుడు మళ్లీ వీరగేయాలాపన చేస్తేగాని సైన్యం చైతన్యవంతం కాదని, అశోకుని సేనాపతి ప్రియురాలిని బలవంతంగా కవికి (రెండో) పత్నిని చేస్తాడు అశోకుడు. కాని, కవి శృంగార గేయాలు పాడినాడేగాని, వీర గేయాలు పాడలేదు. అప్పుడు కవి రెండో పత్నిని అపహరింపజేసి, అది శత్రువుల పనేనని చెప్పగానే కవి ఉద్రేకపడిపోతాడు. వీరగేయాలాపన చేస్తాడు. సైన్యం ఆ గేయాలు విని ఉత్తేజితమవగానే అశోకుడు కళింగయుద్ధం చేస్తాడు. ఆ యుద్ధంలో కవి చనిపోతాడు. అతనిపై బడి ఆ రెండవ భార్య కూడా చనిపోతుంది ప్రియురాలిని పోగొట్టుకున్న అశోకుని సేనాపతి సన్యసిస్తాడు. ఇదీ రచయిత చెప్పిన కథా సంగ్రహం. ఎంత బలహీనమైన కథనం? పైగా 'సమాజంపై సంగీత సాహిత్యాలకున్న ప్రభావాన్ని చాటుటే ఈ నాటకం ధేయమ'ని ఓ స్టేట్‌మెంట్ కూడా ఇచ్చారు.

**అనుచిత కల్పన :** పై స్టేట్‌మెంట్ కోసం ఏ కాశీమజిలీ కథ తీసికొన్నా సరిపోతుంది కదా? మహానుభావుడైన అశోకుని భ్రష్టు పట్టించడ మెందుకు? కల్పన, యథార్థాన్ని కబళించకూడదు. మౌర్య చక్రవర్తులు (చంద్రగుప్త మౌర్యుడు, క్రీ.పూ. 324-300, అతని కొడుకు బిందుసారుడు, క్రీ.పూ. 300-273, అతని కొడుకు అశోకుడు, 273-232) విశాలమైన భారతదేశాన్ని పాలించి, రాజకీయ ఐక్యతను, సుస్థిరతను, చక్కని పాలనా యంత్రాంగాన్ని స్థాపించారు; ప్రాజ్ఞులని పేరు పొందారు. ఇందుకు ఆధారాలు - కౌటిల్యుని అర్థశాస్త్రం, మెగస్త నీసు ఇండికా, విశాఖదత్తుని ముద్రా రాక్షసము, అశోకుని శిలాశాసనాలు. బిందుసారుని మర ణానంతరం క్రీ.పూ. 273లో చక్ర వర్తియైన అశోకుడు సుమారు 40 సంవత్సరాలు విశాల భాంతావనికి ఏకచ్ఛత్రాధిపత్యం వహించిన వీరుడు. కౌటిల్యుని అర్థశాస్త్రాన్ని ఆధారంగా చేసికొని సుశిక్షిత సైనికబలం కలిగిన వారు మౌర్యులు. 6 లక్షల కాల్బలము 30 వేల అశ్వికదళము, 9 వేల గజబలము, 8 వేల రథాలు ఉండేవి. సైనిక పాలన నిర్వహించడానికి 30 మంది సభ్యులు గల ఒక సంఘం, దానికి అనుబంధంగా 5 గురు సభ్యులు గల 6 ఉప సంఘాలుండేవి. ఒక్కొక్క ఉపసంఘం ఒక్కొక్క అంశాన్ని, అంటే - కాల్బలము, అశ్వబలము, గజబలము, రథబలము, నౌకాబలము, ఆహారము - రవాణాను పర్యవేక్షించేవి. ఇది చరిత్ర. దీనిని ఇష్టమొచ్చినట్టు మార్చడం సబబు కాదు.

అశోకుడు భారత దేశాన్ని పాలించిన చక్రవర్తులలో అగ్రగణ్యుడు. ప్రపంచ చక్రవర్తులలో విశిష్ట స్థానాన్ని పొందినవాడు. వీరుడు. పాలనా దక్షుడు. ధార్మికుడు. మనసున్న మంచి మనిషి. హెచ్.సి. వెల్స్ అనే చరిత్రకారుడు ఇలా అన్నాడు "Amidist the tens and thousands of the names of monarchs that crowd the columns of history, the name of the Asoka shines and shines alone, almost like a star" అంతటి మహానుభావుని; ఒక సాధారణ కవి గేయా లాపన వల్ల సైనిక ప్రేరణ పొందేందుకు వెంపర్లాడిన చేతగాని వానిలా, పైగా అందుకు హేయమైన తార్పుడు వ్యవహారాన్ని అంటగట్టడం క్షంతవ్యం కాదు.

**రచన :** కథాంశం పక్కనబెట్టి రచన గురించి కూడా కొంచెం చెప్పక తప్పదు. ఈ నాటకంలోని పద్యాలు చాలా వరకు గణభంగం, యతిభంగం, ప్రాసభంగంతో కూడుకున్నవే. అసలు ఈ నాటక రచయిత ఛందస్సు గురించి పట్టించుకున్నట్టు లేదు. పద్యము-గేయము, ఈ రెంటికి అభేదము పాటించినట్టుంది. పద్యాలుగా పేర్కొన్న చాలా కందపద్యాలు అసలు పద్యాలే కావు అని చెప్పడానికి బాధగా వుంది.

కం॥ కందము త్రిశరగణంబుల - నంద
ముగా భ-జ-సనల ములటవడి మూటన్
బొందును నల జల నాటిట - నొందుందుద
గురువు జగణ ముందదు చేసిన్.

అని కందపద్య లక్షణాన్ని, సులక్షణ సారంలో చెప్పాడు తిమ్మకవి. కందపద్యం చిన్నదే గాని నిబంధనలు మాత్రం ఎక్కువ. అవి - (1) భ-జ-స-నల - గగ అనే 5 గణాలు మాత్రమే వాడాలి. (2) ఒకటి-మూడు పాదాలు ఒక రీతిగాను, రెండు-నాలుగు పాదాలు ఒకరీతి గాను ఉండాలి. (3) ఒకటి-మూడు పాదాల్లో మూడేసి గణాలు, రెండు-నాలుగు పాదాల్లో ఐదేసి గణాలు మొత్తం 16 గణాలుండాలి. (4) బేసి సంఖ్య (1,3,5,7) గణాలుగా జగణం వాడరాదు. (5) ఆవర గణం నలము గాని జగణంగాని వాడాలి. (6) రెండు-నాలుగు పాదాల్లో చివరి అక్షరం గురువు కావాలి. అంటే - 'సగణం'గాని 'గగ' కాని వాడాలి. (7) ప్రాస పూర్వాక్షరం గురువయితే గురువుగాను, లఘువైతే లఘువుగాను ఉండాలి. (8) రెండు-నాలుగు పాదాల్లో నాల్గవ గణం ప్రథమాక్షరం యతిస్థానం. ప్రాసయతి కూడదు. (9) ప్రాసనియమముంది. (10) గణాల నియతి (క్రమం) లేనందున అక్షర నియతి లేదు.



'సామ్రాట్ అశోక'లో ఒక దృశ్యం



'సామ్రాట్ అశోక'లో ఒక దృశ్యం

మరి ఈ నాటక రచయిత రచించిన కందపద్యాలు మచ్చుకి ఓ మూడింటిని ఈ క్రింది ఉటంకిస్తున్నాను. అవి పద్యాలేనా ? అనే పరిశీలన పాఠకులకే వదిలేస్తున్నాను –

**1వ దృశ్యంలో :** "కం,, వీరత్వము నాకిష్టము – వీరత్వములేని జీవి వీరుండెట్లగుకా – పురుషులు యెల్లప్పుడు – నీరసపడి నిష్కమింత్రు నల్వురు నవ్వన్."

అదే దృశ్యంలో : "కం,, నాశక్తియుక్తులను – నా శర ప్రయోగపు నాణ్యత లెల్లన్ దేశరక్షణకే యర్పించెదనని – యీ సభలో శపధము ఈ భువిమెచ్చన్."

**2వ దృశ్యంలో :** "కం,, సున్నితమగునీ సుందరపాదం – చెన్ని విధంబుల నొచ్చెనొ బాధన్ – నిన్నీవిధి బాధించిన ధర – కున్నది గుండె కాదు కుంపటిగాకన్"

ఇక, "మూర్చాక్రాంతురాలై" "నీరసుడయ్యాడు", "హస్తిమశకాంతర తారతమ్యం", "ప్రాణంలేని పాషాణం", "గగ్గురుపాటు" మొదలైన విచిత్ర పదబంధాలూ ఉన్నాయి. భాషా శాస్త్రంపై పట్టు సాధించనిదే పద్య నాటక రచన చేయడం సాహసమే.

**సంగీతం :** ఈ నాటకానికి ఉపయోగించిన వాయిద్యాలు – హార్మోనియం – ఎలక్ట్రానిక్ కీ బోర్డు, తబలా – **పాటలకు, పద్యాలకు ఉపయోగించిన రాగాలు** : కళ్యాణి మధ్యమావతి – శంకరాభరణం – మాండ్ – పటదీప్ – శుభ పంతువరాళి – శివరంజని – హిందోళం – కానడ – బృందావన సారంగ – దేశ్ – అఠాణా – పహాడి – సరస్వతి – సింధుభైరవి– ఆనందభైరవి – బిళహరి – చారుకేశి – కాఫీ – నాట – అమీర్ కళ్యాణి – మోహన్ – ధన్యాసి – భీంపలాస్ మొదలైన మంచి రాగాలనే ఎంచుకున్నారు. కాని, కవి శేఖరుని పాత్రధారి తప్ప మిగిలిన వారు న్యాయం చేకూర్చలేక పోయారు. పైగా

బాణీలన్నీ లలిత ఫక్కీ (ఘంటసాల శైలి)లో ఉన్నాయి. కొన్ని పద్యాలకయినా, సంప్రదాయ పద్య నాటకశైలి కూరిస్తే బాగుండేది. హార్మోణియం కీబోర్డు బాగానే వాయించారు. పాటలు పాడేవారు లయ తప్పితే, తబలిస్ట్ కూడా లయ తప్పక తప్పేది కాదు – కాని, తప్పు తబలిస్టిది కాదు.

**రంగాలంకరణ :** అలంకరణంటూ ప్రత్యేకంగా ఏమీ లేదు. 1) సభా భవన తెర 2) మాసిపోయిన స్థంభాల తెర (దీనిని ఉద్యాన వనవిహారానికి వాడేరు) 3) అశోకుని మందిరాంతర్భాగం తెర 4) కవి ఇంటి గోడ, ద్వారం, స్థంభాలు, కిటికీలు చిత్రించిన తెర 5) ఉద్యానవనం తెర 6) రాజవీధి తెర 7) తెల్లని తెర.

**లైటింగ్ :** సాధారణం. ప్రత్యేకత ఏమీ లేదు. నిర్వహించిన వారి పేరూ చెప్పలేదు.

**ఆహార్యం :** సాధారణం. కవికి పెట్టిన విగ్ బాగాలేదు. దుస్తుల విషయంలో శ్రద్ధ తీసికోలేదు. క్రీ.పూ. మూడవ శతాబ్దికి చెందిన కట్టుబొట్టు కనబడలేదు. పైగా అశోకుడు యుద్ధంలో పాల్గొనే సన్నివేశంలో శిరస్త్రాణం లేదు. కవచం లేదు. The Mouryan Army Soldiers were provided with armours like helmet, body armour, shields, leg armours etc అని చరిత్ర. కాని ఇక్కడ అశోకునికే లేవు. ఒక మిగిలిన వారికేం చేపిస్తారు?

**పాత్రలు – పాత్రధారులు :**

**1. అశోకుడు (బి.బ్రహ్మయ్య) :** ఎత్తు, బలము, రూపము సరిపోయినా, నటనలో ప్రతిభ కనపడ లేదు. గాత్రంలో శ్రావ్యత కూడా తక్కువే. సంగీతం పై, రాగంపై అవగాహన కూడా తక్కువే. నేర్చు కొన్న కొన్ని రాగాలు – కళ్యాణి – కానడ – వగైరాలు అలా అప్పజెప్పేశారు. మాటలు కొన్ని చోట్ల (స్లిప్) తడబడ్డాయి.

**2. మహామంత్రి (జి. వెంకటరామయ్య) :** వేషం సరిపోయినా, నటన, గాత్రంలో శ్రావ్యత అంతంత మాత్రం. కొన్ని చోట్ల మాటలు తడబడ్డాయి. కళ్యాణి–పహాడి దుర్గ – సరస్వతి – ధన్యాశి – మొదలైన రాగాలలో పద్యాలు సాదాగా చదివారు.

**3. విప్రలంబుడు (యం. వెంకటేశ్వర్లు) :** పేరుకు విదూషకుడే గాని నవ్వించిందేమీ లేదు. నామ మాత్రపు పాత్ర. అయితే, అఠాణా, చారుకేశి, సరస్వతి రాగాలలో పద్యాలు కొంత బాగానే అన్నారు. జంధ్యంతో వీపుగోక్కొని అదే హాస్య మనుకుంటే ఎలా?

**4. ప్రణయగుప్తుడు – సైన్యాధ్యక్షుడు (యన్. కృష్ణ)** : ఇదో ప్రధానమైన వేషమే. విగ్రహం – రూపం – సరిపోయినా వేషరచన సైన్యాధ్యక్షునిగా లేదు. కనీసం కత్తి లేదు (అశోకునికే లేదు – అదీ కళింగ యుద్ధానికి ముందు). ఈ పాత్రకు జానపద కథానాయకుని గెటప్ ఇచ్చారు. బహుశా



'సామ్రాట్ అశోక'లో ఒక దృశ్యం



'సామ్రాట్ అశోక'లో ఒక దృశ్యం

ప్రేమికుడని కాబోలు; ఇతను తన ప్రేయసి (మాధవి)తో ప్రణయ సన్నివేశాలు, తరువాత విరహం, సన్యాసం ఇత్యాదులను ఓ మాదిరిగా అభినయించారు. పద్యాలు పటదీప్ – హిందోళం – బృందావన సారంగ – మధ్యమావతి – రాగాలను బలవంతంగా అన్నారు. ఇతనిది కూడా పాడగలిగే గొంతు కాదు. నటన సాధారణం.

**5) కవిశేఖరుడు (టి. కోటేశ్వరరావు) :** నాటకం పేరు అశోకునిదైనా కథలో ఈ పాత్రకే పరిధి, ప్రాధాన్యత ఎక్కువగా ఉంది. వేషరచన బాగ లేదు. విగ్గు చెడగొట్టింది. వయసు ఎక్కువ కనిపించింది. నటన మామూలే. కాని గొంతులో శ్రావ్యత బాగుంది. ఈ మొత్తం టీమ్‌లో పాడ గలిగింది ఈయనొక్కరే. పద్యాలను శంకరాభరణం – శివ రంజని – పహాడి – సింధుభైరవి – కానడ – ఆనందభైరవి – హిందోళం – బిలహరి – మోహన – బృందావన సారంగ – అమీర్ కళ్యాణి – మధ్యమావతి రాగాలలో లలిత ఫక్కీలో శ్రావ్యంగానే అన్నారు. ఇతనొక్కరే ఈ నాటకాన్ని నడిపించింది. అయితే పాటలకు మాత్రం పలు మార్లు లయపోయింది. కొన్ని చోట్ల మాటలు కూడా తడబడ్డాయి. ఉన్నంతలో మిగిలిన వారికంటే ఇతను నయం. ఇతని తర్వాత పాడగలిగిన గొంతులు, విప్రలంబ, మాధవి పాత్ర ధారులవే.

**6) మాధవి (యస్. అరుమల) :** ఈ పాత్రయే కథానాయకి. వేష రచనలో ప్రత్యేకత లేదు. ఈమె ఆస్థాన నర్తకి. సైన్యాధ్యక్షుని ప్రియురాలు. కాని భార్య పోయి విషాద గీతాలు ఆలపిస్తున్న కవికి రెండో భార్యగా (దేశం కోసం) వెళ్లమన గానే, బలవంతంగా ఒప్పుకుంటుంది. కవితో కూడా యుగళ గీతాలు పాడుతుంది. చివరకు కవి యుద్ధరంగంలో చనిపోతే అతనిపై పడి బాధపడి, ఏడ్చి సులభంగా (గుండె ఆగి) చనిపోతుంది. ఇది, ఈ పాత్ర రూపకల్పన. నటనకు ఓ మాదిరి అవకాశమున్నా పండించ లేదు. "రారా రారా" అనే మాండ్ రాగంలో చతురస్ర గతిలో పాడిన పాటలో లయపోయింది. నృత్యం కూడా డ్రామా నృత్యమే. దుస్తులు : ఆకుపచ్చరంగు పావడా, అదే రంగు జాకెట్, ఎర్రని పైటవాణి. ఈ వేష ధారణ క్రీ.పూ. 3వ శతాబ్దికి చెందినదా? గాత్ర శ్రావ్యత సాధారణం – కానడ – రాగమాలిక – నాట – అమీర్ కళ్యాణి + హిందోళం – మోహన – కాఫీ – సునాద వినోదిని – భీంపలాస్ – రాగాలలో పాటలు–పద్యాలు వినిపించారు. గొంతులో శ్రావ్యత ఫరవాలేదు.

**7)** మిగిలిన – కంచుకి – ముహ్యారుదు – భటులు నామ మాత్రములు అలంకార ప్రాయములు.

**దర్శకత్వం :** స్క్రిప్ట్‌లోని లోపాలు గుర్తించ లేక పోవడం దర్శకుని వైఫల్యమే. పాత్రలకు తగిన వారిని ఎంపిక చేసుకోలేదు. రాజీ పడ్డారు. ఈ సమీక్షలో ఏవైతే తప్పులుగా చెప్పుకున్నామో వాటికి బాధ్యత దర్శకునిదే (సి.వి. శివప్రసాద్). ఇంకా మరికొన్ని – 1. కవి మెడలోని హారం తీసి నర్తకి మెడలోనే వేస్తాడు, కూడదు. చేతి కివ్వడమే (అందునా స్త్రీలకు) మర్యాద. 2. హారం మెడలో పడగానే నర్తకి కొత్త పెళ్లి కూతురులా సిగ్గు పడుతూ అంతజోరుగా పరిగెత్తి సభ నుంచి వెళ్లిపోవడం సభామర్యాద కాదు. సభకు నమస్క రించి వెనక్కి తగ్గి వినయంగా వంగి వెళ్లడం రాజాస్థానంలో పాటించాల్సిన మర్యాద. 3. నీ ప్రేమను త్యాగం చెయ్యి అని ప్రియుడైన సేనాపతి ప్రియరిరాలైన నర్తకితో చెప్పగానే మూర్ఛపోతుంది. సేద తీర్చకుండా ఒదిలేసి వెళ్లిపోతాడు సేనాపతి. 4. యుద్ధరంగంలో అశోకుని దగ్గరకు పంచె–చొక్కా వేసికొని దెబ్బతగిలినట్టు అభినయిస్తూ ప్రవేశిస్తాడు. కవి యుద్ధ రంగానికి అలా. ఎలా వస్తాడు? అయితే దెబ్బ ఎలా తగిలింది? ఎక్కడ తగిలింది? (దెబ్బగాని, రక్తంగాని కనపడవు చేత్తో పొట్టను అదిమిపట్టుకుని బాధనభినయిస్తూ ప్రవేశిస్తాడు). నాలుగు మాటలు అశోకునితో చెప్పి, "నన్ను క్షమించండి" అని నేలపడి (సులభంగా) చని పోతాడు. అశోకుడు శివరంజని రాగంలో విలపిస్తాడు. ఈ పద్యమయిన వెంటనే నర్తకి నల్లని జాకెట్, వైలట్ కలర్ చీర ధరించి ప్రవేశించి అశోకుని గద్దించి, కవి దేహంపై బడి ఏడ్చి, సులభంగా చనిపోతుంది. కవి మీద అంత అభిమానమా? బలవంతాన తన ప్రియుని దగ్గర నుండి విడదీసి కవికి రెండో భార్యగా కట్టబెట్టారే! మరి అంతగా చనిపోయేటంతగా అభిమాన మెప్పుడు కలిగింది? భారతనారి కదా! కలగక చస్తుందా? ఇలా తర్కించుకుంటూ పోతే అర్థం కాని అంశాలు బోలెడు కనిపిస్తాయి. వినిపిస్తాయి, అనిపిస్తాయి.

**(సశేషం)**



'సామ్రాట్ అశోక'లో ఒక దృశ్యం



# నంది నాటకోత్సవంపై ప్రజాభిప్రాయాలు

తిరుపతిలో జరిగిన నంది నాటకోత్సవాలకి విచ్చేసిన ప్రేక్షకుల్ని, నటుల్ని, దర్శకుల్ని పలకరించటం జరిగింది. 'నంది' మీద వారి అభిప్రాయాలు తెలుసుకొందాం. గత నంది నాటకోత్సవాల వైభవం ఇక్కడ వారి సహకారం లేకపోవడం వలన అంతగా కనిపించటం లేదు. ఇది సమాచారలోపమో సమన్వయలోపమో పెద్దలు ఆలోచించాలి. భవిషత్‌లో ఇలా సమన్వయలోపం జరగకుండా చూస్తే నాటకానికి, నటీనటులకి ఉత్సాహభరితంగా ఉంటుంది. నంది నాటక ప్రదర్శనలు ఎలా ఉన్నప్పటికి ప్రేక్షక స్పందన ఆశించినంతగా లేదు.

**– రవికుమార్, క్షేత్రయ కళా సమితి, హైదరాబాద్.**

గవర్నమెంట్ వారు పోటీల్లో దిగకూడదు. గవర్నమెంట్‌కి పోటీలకి సంబంధంలేదు. గవర్నమెంటు ఆదాయం ఖర్చు పెట్టడానికి ఇంకా చాలా ప్రధానమైన ఆహారం, విద్య, రోడ్లు ఇవ్వన్ని ప్రజలకి అవసరం ఇంకా అనేక రంగాలలో ప్రభుత్వ డబ్బును ఖర్చు పెట్టవలసి ఉంది. సంస్కృతి అనేది గవర్నమెంట్ బాధ్యత కాదు, మన దేశంలో ముఖ్యంగా ఆంధ్రదేశంలో అలా ఎందుకు అయిందో దానికి కొన్ని రాజకీయ కారణాలు ఉన్నాయి. ప్రపంచంలో ఏదేశంలోనైన కళలకి ప్రభుత్వానికి సంబంధంలేదు. ప్రభుత్వం చేయవలసినది ఏమిటంటే ఏదైనా మంచి కార్యక్రమం చేస్తున్నప్పుడు 10, 20 శాతం ఆకార్యక్రమానికి రాయితీ కల్పించాలి. ప్రభుత్వం సినిమా నటులకి అవార్డులివడమనేది చాలా అవివేకమైన విషయం

**అయితే నంది నాటకాలు వద్దంటారా?**

అబ్బెబ్బే వద్దని నేను చెప్పను. బేసిక్‌గా నేను నాటకాల మనిషినే. అయితే నేను చెప్పేది ప్రభుత్వం పోటీల నిర్వహించకూడదని. అది నాటకం కావచ్చు సినిమా కావచ్చు టి.వి. కావచ్చు సమాజంలో ఎంతమంది నాటకాలు చూస్తున్నారు. ఇవి కాకుండా ప్రజలకు విద్యవైద్యం ఆహారం, రవాణా ఇవి చాలా అవసరం ప్రజల డబ్బు నాటకాలమీద ఖర్చు చేసే అధికారం ప్రభుత్వానికి లేదు. నూటికి నూరు మంది ప్రజలు నాటకాలు చూడటంలేదు.

**మీరు బేసిక్ చెబుతుందేందంటే ప్రభుత్వం నాటకాల పోటీలనిర్వహించ వద్దంటున్నారు. కాని 'నంది' ఏర్పాటు చేసిన తరువాత తెలుగునాటకరంగంలో ముఖ్యంగా పద్యనాటకం కొత్త పుంతలు తొక్కుతుంది. 'నంది' ఏర్పాటు చేయనట్లయితే పద్య నాటకం మరుగున పడిపోయేది.**

మీరు పొరపాటు పడుతున్నారు. నందికి ముందు అసలు నాటకచరిత్రే లేదని చెబుతున్నారు. ఆంధ్రదేశంలో ఇంతకు ముందు ఉంది. ఇక ముందు కూడా ఉంటుంది.

**– అప్పాజ్యోష్యుల సత్యనారాయణ, ఛైర్మన్, అజో–విభో–కందాళం పౌండేషన్,అమెరికా**

నందిలో ప్రదర్శించిన నాటకాలని రికార్డుచేసి సి.డి. రూపంలోకి తెచ్చి తక్కువ ధరల్లో అందచేస్తే 'నంది' చూడలేకపోయిన గ్రామ ప్రజలు సైతం నాటక విజ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చు.

**– కె.సి. దుర్గప్పశెట్టి, వెంకటాపురం చిత్తూరు జిల్లా.**

ఇది వరకు 'నంది' నాటకాలలో మానాటికలు సెలక్ట్ కాకపోయినా మంచి నాటికల్ని సెలక్ట్ చేసుకున్నారు. కాని ఈ సారి అంతస్టాండర్డ్ ఉన్న ప్రదర్శనలు రాలేదు. పేరున్న కళాకారులను మాత్రమే సెలక్ట్ చేస్తున్నారు. మాలాంటివారిని పట్టించుకునే నాధుడేలేడు మా బాధంత మావి సెలక్ట్ కాలేదని కాదు. బావున్న నాటికల్ని సెలక్ట్ చేయలేదని జడ్జీలంతా కూడా రికమెండేషన్‌లతో వస్తున్నారు. వారు కూడా అదేవిధంగా సెలక్ట్ చేస్తున్నారు.

**– నారాయణ రావు, నటుడు, తోంపాలెం, అనకాపల్లి.**

గత పదేళ్ళ నుండి కూడా కొత్త నాటకాలు రావాలి, కొత్త సమాజాలు, కొత్త కథలు, కొత్త కళాకారులు రావాలని అంటున్నారు. కాని ప్రాథమిక స్థాయిలోనే కొత్త అనే దాన్ని తుంచేస్తున్నారు. పేరున్నవాళ్ళయితే ఫలానా ఫలానా అని 80 శాతం ఒక అంచనాకి వచ్చేస్తున్నారు. ఏ సంవత్సరానికి అ సంవత్సరం ఇలానే జరుగుతుంది. వచ్చే నంది నాటకోత్సవాలకైనా కొత్త తరాన్ని ప్రోత్సహించాలి. కొత్త తరహాలో ఉండే నాటకాలకు ప్రాధాన్యత ఇవ్వాలి. ఇన్‌ఫ్లియన్స్ అనేది పని చేయకుండా ఉండాలి. ఏర్పాట్లు విషయంలో మరింత జాగ్రత్తలు తీసుకోవాలి. మేము ప్రదర్శించిన నాటికకు స్టేజిమీద సమయం సరిపోక లైటింగ్ సెట్స్ విషయంలో చాలా ఇబ్బంది పడాల్సి వచ్చింది. లైట్స్ చెక్‌చేసుకోకపోయాం. మైక్‌లు చెక్‌చేసుకోలేక పోయాం. ప్రదర్శన ప్రారంభమైన 20 నిమిషాల వరకు మాకు మైకులు పని చేస్తున్నది లేనిది తెలియలేదు. నాటక ప్రదర్శనకు మరికొంత సమయమన్నా పెంచాలి లేదా స్టేజి అనుభవం ఉన్న వారు అందుబాటులో ఉండి ప్రదర్శకులకు సహకరించి, ప్రదర్శనకు కావలసిన సాంకేతిక అంశాలను వారికి అందుబాటులోకి తేవాలి. నెలలతరబడి రిహార్సల్స్ చేసి ప్రదర్శన సమయంలో అవస్థలు పడి సరైన ప్రదర్శన ఇవ్వలేకపోవడం ప్రతి ప్రదర్శకుడ్ని బాధించే విషయం. మేము రిహార్సల్స్‌లో చేసిన దాంట్లో సగమైనా స్టేజిమీద చేయలేక పోయాం కారణం టెక్నికల్ ప్రాబ్లమ్స్.

**– గంగాధర్‌వీర్ల, రచయిత, దర్శకుడు, హైదరాబాద్.**

మా నాటకాన్ని టెక్నికల్‌గా ఎక్కువ శ్రద్ధ తీసుకున్నాం నాటకానికి ఆ అవసరం ఉంది. గతంలో మూడుసార్లు నంది నాటకోత్సవాలలో పాల్గొన్నాం. పాండవవనవాసంకి ప్రథమ బహుమతి వస్తుందనుకున్నాం. ద్వితీయ బహుమతి వచ్చింది. సంతోషించించాం. తరువాత శ్రీరామపాదుకలు రెండుసార్లు వరుసగా వచ్చాం. బహుమతి నాటకంగా ప్రేక్షకులనుండి ప్రశంసలు పొందాం కాని ఒక బహుమతి కూడా రాలేదు. అందువల్ల గత సంవత్సరం కూడా నందిలో పాల్గొనలేదు. అసలు నందిలోనే పాల్గొన కూడదనుకున్నాం ఇప్పుడు పాల్గొనటానికి కారణం రమణాచారిగారి ఆధ్వర్యంలో జరుగుతుంది కాబట్టి ఇప్పుడైనా మాకు న్యాయం జరుగుతుందని పాల్గొన్నాము. ఈ నాటకానికి 40 వేలు ఖర్చుపెట్టాం కాని ఖర్చు గురించి ఆలోచించలేదు.

సవేరా ఆర్ట్స్ స్థాపించి 25 సంవత్సరాలవుతుంది. ఈ సంవత్సరం బహుమతి గెలుచుకుంటే మాకు ఉత్సాహాన్ని ఇస్తుంది.

**– వెంకటయ్య, దర్శకులు, సవేరా ఆర్ట్స్, కడప.**

**కమిటీల వారు ఎక్కడా కనిపించటం లేదు. ఏమైయ్యారు** ? ఐక్య వేదిక తాలూక మెంబర్స్‌ని 15 మందిని తెచ్చాం. సగం మంది స్టేజిమీద ఉన్నారు. సగం మంది ఆడిటోరియంలో ఉన్నారు. మీరు చూళ్ళేదేమో అక్కడ కూడా పెట్టాం స్టేజిమీద ఆరుగుర్ని పెట్టాం. మరి లోకల్ వాళ్ళు కనిపించటంలేదు. వాళ్ళు కూడా ఉన్నట్లు ఉన్నారు.

గతం కంటే ఈ సారి చాలా తక్కువ మంది కనిపిస్తున్నారు. మీరుతీసుకరాలేదా?

అది కాదు ఇక్కడ కలెక్టర్ ఇక్కడి వాళ్ళు చేస్తారని చెప్పారు.

**– నూశెట్టి రామ్మోహన్‌రావు, అధ్యక్షులు, రంగస్థల కళాకారుల ఐక్య వేదిక ఆంధ్రప్రదేశ్**

నాటకాల ప్రదర్శనలో స్థాయితగ్గలేదు. ఏర్పాట్లు, థియేటర్ చాలా గొప్పగా ఉంది ఇలాంటి థియేటర్స్ ఉంటే మంచి నాటకాలు చాలా వస్తాయి. కాకపోతే సరైన కో ఆర్డినేషన్ లేకపోవడం మైకులు ఫెయిల్ కావడం తప్పించి ఏమి ఇబ్బందులు లేవు. సౌండ్ విషయంలో గతంలో హైదరాబాద్ విజయవాడలో కూడా ఇలానే జరిగింది కాకపోతే ఈ సారి సౌండ్‌సెట్‌కావడానికి ఆరురోజులు సమయం తీసుకుంది. చివరి రెండు రోజుల ప్రదర్శనలు బాగా వచ్చాయి. నాటక ప్రదర్శనలు నాకు చాల తృప్తి నిచ్చాయి.

**– చిక్కాల బాలాజీరావు, నందలూరు, కడప.**

మహతి కళాక్షేత్రంలో నంది నాటకోత్సవం జరగటం ప్రతి కళాకారుడు గర్వించదగిన విషయం ఆ అనుభూతిని నేను అనుభవిస్తున్నాను, తిరుపతిలో సాంఘిక నాటకాలు ఉన్నాయి. ఇక్కడ వెంకటేశ్వర నాట్య కళాపరిషత్‌లో ప్రదర్శిస్తున్నారు. పౌరాణిక నాటకాలకు ఇక్కడి ధర్మ ప్రచార పరిషత్‌వారి సహకారంతో ప్రదర్శిస్తున్నారు. వాటికి తిరుమల తిరుపతి దేవస్థానం ఆర్థిక సహకారం లభించటం వలన పౌరాణికాలు ఎక్కువ ప్రదర్శిస్తున్నారు. ఇక్కడ వెంకటేశ్వర నట శిక్షణాలయాన్ని స్థాపించి పద్యనాటక జవసత్వాలను పెంపొందింపచేయాలనే ప్రయత్నానికి తిరుమల తిరుపతి దేవస్థానం వారు దీనికి అన్ని విధాలుగా సహకరిస్తున్నారు. మీరన్నట్లుగా సాంఘిక నాటకాల ప్రాశస్త్యం చాలా తక్కువని చెప్పకతప్పదు. కాని కళాశాలల్లో ఆయా సంవత్సరాలలో వీటిని ప్రదర్శిస్తున్నారు. ప్రజల్ని చైతన్య వంతుల్ని చేసే నాటకాల్ని అక్కడ ప్రదర్శిస్తున్నారు. ఇది దివ్యక్షేత్రం కాబట్టి ఇక్కడ పౌరాణిక పద్యనాటకమే ఎక్కువగా ప్రదర్శిస్తున్నారు.

**– వేద వ్యాసరంగ భట్టర్, స్పెషల్ ఆఫీసర్, మహతి ఆడిటోరియం, తిరుపతి.**

ఈ నంది నాటకోత్సవాలను పరిశీలించినట్లయితే భోజనాల విషయంలో గత నంది నాటకోత్సవాలలో ఇంతకంటే బాగా చేశారు. విజయవాడలో ఆహారం బాగ పెట్టారు. ఇక్కడ ఆలోపం కొట్టొచ్చినట్లు కనిపించింది. మిగతా ఏర్పాట్లన్ని భాగానే ఉన్నాయి. విజయవాడకంటే కూడా బాగా ఉన్నాయి. సౌండ్ విషయానికి వస్తే మైక్స్ అధ్వానం విజయవాడలోకాని హైదరాబాద్‌లో కానీ ఇంత ప్రాబ్లం ఎదుర్కోలేదు. ఏర్పాట్లు ఇంత బాగా చేసిన ఒక్క మైక్ వల్ల ప్రయోజనం లేకుండా పోయింది.

**– సాయిలు, దర్శకులు, మిర్యాల గూడ.**

నంది నాటకోత్సవాల ఆరంభం నుండి ఇప్పటి వరకు మంచి ప్రయోజనాన్ని కల్గిస్తున్నాయి. ఉన్నతమైన విలువల్ని పెంపొందించాలనే వారికి ఈ నాటకోత్సవాలు దోహదం చేస్తున్నాయి. నంది నాటకోత్సవాల వలన ఇంతకంటే ఎక్కువ జరగాలని నేననుకుంటున్నాను నాటకమనేది ప్రజల మధ్య తిరగాలి. ప్రజల అనుభవాల్ని గ్రహించాలి. ప్రజల్లో చైతన్యాన్ని పెంపొందించే విధంగా మండలాలకు, గ్రామాలకు పంపి ప్రజల్ని చైతన్య వంతుల్ని చేయాలి. ఇది కష్టమైన విషయమైనా చేస్తే ప్రయోజనం ఉంటుంది.

**– కాకరాల, రంగస్థల, సినీనటులు,చెన్నై.**

ప్రతి సారి నందిలో పునరావృతం అవుతున్న దురదృష్టం మైకులు పని చేయకపోవడం, గతంలో విజయవాడలో కూడా ఇలానే జరిగింది. ఇక్కడ ఆసమస్య కన్‌టిన్యూ అయింది. ఈ నాటకోత్సవాలు జరిపేటప్పుడు చాలా అనుభవజ్ఞులైన నటీనటసమాఖ్య లేవయితే ఉన్నాయో వారిని పిలిపించి వారితో చర్చించి, ఈ నాటకాలు ప్రదర్శించే వారికి టెక్నికల్‌గా ఏ అవసరాలు ఉన్నాయో తెలుసుకోవడం అవసరం. వారికి అనుగుణంగా వీటిని డిజైన్ చేసినట్లయితే ఈ సమస్యలు రావు.

**– గంధం నాగరాజు, రచయిత, నర్సారావుపేట.**

కలెక్టరుగారు ఇక్కడ కమిటీల విషయంలో ఎక్కువ మంది వద్దన్నారు. బయట నుండి కూడా వద్దన్నారు. తరువాత వారిని ఒప్పించి కొద్దిమంది అనుభవం ఉన్నావారిని రప్పించటం జరిగింది అయితే ఇక్కడ ఏర్పాట్లులో జరిగిన లోపాలకు కారణం అధికారుల అనుభవరాహిత్యం అని చెప్పక తప్పదు అధికారులకు అవగాహన ఉన్నట్లయితే ఈ ఏర్పాట్లు ఇంకా బాగా జరిగేవి.

**– డా॥ నటరాజన్, తిరుపతి.**

టెక్నికల్‌గా సమస్య ఉత్పన్నం కావడానికి కారణం ఎఫ్.డి.సి. వారు పంపిన కమిటి సూచించిన డిజైన్ ఏది ఇక్కడి వారు చెయ్యలేదు. ఇక్కడ అవగాహనలోపం చాల ఉంది. చివరి సమయంలో వారు చేతులేత్తేశారు. 15వ తేది సాయంత్రం ఏర్పాట్లు విజయవంతం కావడానికి కారణమైంది అయితే సౌండ్‌విషయంలో ఉన్నలోపం అలాగే ఉండిపోయింది. చివరి రెండురోజులు సమస్యలు రాకపోవడానికి వాళ్ళు కొత్తగా తెచ్చిన సౌండ్ సిస్టంను తీసివేసి బయటనుండి తెప్పించారు.

సురభిటీమ్ లైటింగ్ కర్టెన్స్ విషయాలను ఎలాంటి లోపం జరగకుండా చూసుకుంది.

**– సురభిపూర్ణ, హైదరాబాద్.**

పౌరణిక పద్యనాటకాలు చాలా బావున్నాయి. సాంఘిక నాటకాలు నాటికలు సమాజంలో సమస్యలని తీసుకొన్నారు. అయితే మాకోరికేందంటే జోనుల స్థాయిలో పోటీలు పెట్టి అక్కడ ఎంపికైన ప్రదర్శనల్ని తుదిపోటీలకు ఎంపికచేసుకుంటే నాటకాల విషయంలో వెనుక పడ్డ జిల్లాలు కూడా ప్రయోజనం పొందుతాయి. నాటికలు, నాటకాలు సంఖ్య పెంచాలి. వాటి పారితోషికాలు పెంచాలి సినిమా, టి.విల వలన చెడు జరుగుతుందని బాధపడేకంటే ప్రయోజనాత్మకమైన నాటక రంగాన్ని ప్రోత్సహించవలసిన అవసరం ఉంది. ఆ దిశగా మేము కృషి చేస్తున్నాము. అలాగే ఎన్.టి.ఆర్. రంగస్థల పురస్కారం నగదుని పెంచి దాన్ని మరింత విలువైన బహుమతి చెయ్యాలి.

**– బబ్బెళ్ళపాటి సాయి, ఎఫ్.డి.సి. డైరెక్టర్.**

తొలిరోజు మా ప్రదర్శనకు సౌండ్ పని చేయకపోవడం వలనే ఎవరిదగ్గరకు చేరాలనుకున్నామో వారి దగ్గరకు వెళ్ళలేకపోయాయి. సౌండ్ బాగున్నట్లయితే ఇంకా బాగా ఆడేవారం. చివరి రెండు మూడురోజులు మాత్రమే సౌండ్ బాగుంది.

**– గంగోత్రి సాయి, నటుడు, దర్శకుడు, తాడేపల్లి.**

నందినాట కోత్సవాలకు ముందు టెక్నికల్ రన్ జరగాలి. పోటీలు జరిగేటప్పుడు ఎవరైనా ట్రయిల్ రన్ వేసినట్లయితే లోపాలు తెలుస్థాయి. ఒక్కరోజు ముందుగా ఆ ఏర్పాటు జరగాలి ఇందుకు ఏనాటక సమాజమైనా సహకరిస్తుంది.

స్టేజి కమిటికి టెక్నికల్‌గా బాగా తెలిసిన వారు ఉండాలి. వారు సమాజాలకు సహకరించేవారై ఉండాలి. కొత్తగావచ్చిన సమాజాలకు ఎక్కడఏమి ఉన్నాయో తెలియదు. వారికి కావలసిన లైటింగ్, కర్టెన్స్ ఇవి ఉన్నాయి. మీరు ఇవి ఉపయోగించుకోండని చెప్పేవాళ్ళుంటే సమాజాలవారికి మరింత ప్రయోజన కరంగా ఉంటుంది. ప్రదర్శనా క్వాలిటీ పెరుగుతుంది.

**– ఎస్.ఎమ్. బాషా, నటుడు, దర్శకుడు, నర్సరావుపేట**

నంది నాటకోత్సవాలు జరిగేటప్పుడు ముందుగా ఒకటి రెండు రోజులు ఎగ్జిబిషన్ ప్రదర్శనలు ఏర్పాటుచేయ్యాలి. అప్పుడు నాటక ప్రదర్శన వారు అనుకున్న రీతిలో ప్రదర్శించగలరు.

**– మానాపురం సత్యానారాయణ, నిర్వాహకులు, పాలకొల్లు.**

ఇక్కడ నటీనటులని పలకరిస్తే ప్రొఫెషనల్ అర్టిస్టులమని చెబుతారు.కాని వారిలో ఆ ప్రొఫెషనలిజం కనిపించడం లేదు. ఒకసారి బహుమతి వస్తే వాళ్ళు గొప్ప నటులై పోయామని భావిస్తుంటారు. పాత్రలోతుల్ని తెలుసుకోకుండా నటిస్తున్నారు. నంది నాటకోత్సవం చూడడానికి అమెరికా నుండి వచ్చాను. మా నాటకం పంచమ ధర్మం ఇందులో ప్రదర్శిస్తున్నారు. నంది నాటకోత్స వానికి వెబ్‌సైట్ పెట్టినట్లయితే బాగుంటుంది. ఇతర దేశాలలో ఉన్న తెలుగు వారుకూడా పోటీల తాలూకు వివరాలు తెలుసు కోగలుగుతారు. నాటకోత్సవానికి ఇంకా ప్రచారం కావాలి. తిరుపతిలో తప్ప మిగతా ప్రాంతాలలో పత్రికల్లో కవరేజి రావడం లేదు. ప్రభుత్వం నాటకోత్సవానికి ప్రచారం ఇంకా ఎక్కువ చెయ్యాలి.

**– సాయిబ్రహ్మనందం గొర్తి, అమెరికా**


అభినయ

అభినయ మాధ్యమాల మాసపత్రిక

**భారతదేశ నాటక పత్రికల చరిత్రలో తొలి, ఏకైక రంగుల రంగస్థల మాసపత్రిక**

**చందాదారులుగా చేరండి ప్రతినెల అరుదైన ముఖచిత్రం ఉన్న అభినయని అందుకోండి**

| | రూపాయలు | డాలర్లు |
|---|---|---|
| రెండు సంవత్సరాల చందా | రూ. 216/- | 75 $ |
| జీవిత చందా | రూ. 2116/- | 500 $ |
| రాజపోషకులు | రూ. 5116/- | 1000 $ |

చందాలను చెక్స్, ఎం.ఓ.లు, డి.డిల ద్వారా 'అభినయ' పేరిట ఈ క్రింది చిరునామాకు పంపండి

A B H I N A Y A **Telugu Theatre Monthly**

**# 6-1-181/1, Old C.I.B. Quarters, Opp. Trinethra Super Market, Khairatabad, Hyderabad - 500 004. A.P.**

*Cell: 9391111622 Fax: 040 - 23203390*

# నాటక ప్రదర్శనలో సౌండ్ ఎఫెక్ట్స్

✍ కొత్తపల్లి బంగారరాజు

(గత సంచిక తరువాయి)

**నీటి శబ్దములు : Water Effects**

1) మైక్రోఫోన్ (Micro Phone) ముందు ఇక గ్లాసు నీళ్లలో చిన్న గొట్టము (Straw) తో ఉదడం వల్ల నీటి శబ్దాలు పుట్టించ వచ్చును. ఒక తొట్టెలో నీరు తీసుకొని దాని పైన సమానాంతరముగా ఇరుసు ఏర్పరచి, దానికి నాలుగు ఆకులు చక్రము (A Paddle Wheel of Four Blades) అమర్చి Crank తో త్రిప్పి నట్లయిన అనేక రకాలుగా నీటి శబ్దాలను పుట్టించ వచ్చును.



'నోట్ దిస్ పాయింట్' నాటిక ప్రదర్శనకు షీల్డ్ జి. ఆదిశేషగిరిరావు నుండి అందుకుంటున్న

**సముద్రపు కెరటాల హోరు : Waves or Surf**

1) ఎండిన గింజలు లేక గుండ్రని చిన్నలోహపు గుళ్లు గాని, వైర్/తీగ (Wire) తో అల్లిన జల్లడతో తీసుకొని, లయబద్ధముగా దొర్లించినట్లయిన సముద్ర తరంగాలు అలలు, అలలుగా సముద్రపు ఒడ్డున ఇసుక తీరాన్ని తాకిన శబ్దములా భ్రాంతిని కలిగిస్తాయి. 2) ఒక ప్రక్క మూయబడిన డ్రమ్ము గాని, పెద్ద సైజులో ఉన్న అట్టపెట్టె (Card Board Box) గాని, తీసుకొని అందులో ఎండి గింజలు లేక చిన్న లోహపు గుళ్ళువేసి లోపలి భాగములో దొర్లించిన ఈ శబ్దము వస్తుంది. 3) ఒక పెద్ద లోహపు పళ్ళెము (Metal Tray) లో గింజలుగానీ, గుళ్ళుగాని వేసి అటూ – ఇటూ దొర్లించినా ఈ శబ్దము వస్తుంది. అటు నుంచి ఇటు, మళ్లీ ఇటు నుంచి అటు దొర్లించునప్పుడు అలకి అలకి మధ్యనున్న వ్యవధిని గుర్తించి, పాటించవలెను. 4) ఈ శబ్దములతో పాటు నీటి కాకులు (Sea gulls) అరు పులు, టేప్ రికార్డర్ (Tape Recorder) ద్వారా వేసినట్లయిన మరింత సహజముగా ఉంటుంది. 5) పిల్లల తూగుడు బల్ల మాదిరి ఒక స్టాండ్ మీద దీర్ఘచతురస్రాకారముగల పై మూతలేని పెట్టెవంటి దానిలో ఎండిన గింజలు (పెసలు, మినుములు, కందులు పోసి. పెట్టెను పై కెత్తడం, క్రిందికి దించడం క్రమబద్ధముగా చెయ్యడం వల్ల కెరటాల ధ్వని ఉద్భవిస్తుంది. ఈ పెట్టెను ఒక చివరినుంచి మరో చివరికి గింజలు దొర్లించాలి. సరైన వ్యవధిలో కదపాలి. 3) Sand Paper Rubbed Together for Surf 4) ఒక చెక్క పెట్టె తయారు చేసి, దానిలో పై నుంచి క్రింది వరకు అడ్డ చెక్కముక్కలు, ఇవి క్రిందికి ఏటవాలుగా ఉండునట్లు గాను, ఒకదానిక్రింద ఒకటి ఉండేటట్లు గాను, అటు ప్రక్క – ఇటు ప్రక్కగా ఎదురు బదురుగా ఉండునట్లు అమర్చాలి. దీన్ని Rocking Tray అంటారు. అ) అడుగు భాగము ప్లైవుడ్ (Ply Wood) తో చేసి ఈ యంత్రములో అర కేజి బియ్యము పోసి త్రిప్పిన శబ్దము పుడుతుంది. ఆ) అడుగు భాగము Sheet Iron తో చేసి ఈ యంత్రములో గుళ్లు (Shot) పోసి త్రిప్పిన వర్షము రేకు షెడ్డు మీద పడినట్లు శబ్దము పుడుతుంది.

**ఈలలు : Whistles**

1) చాలా రకాల చిన్న ఈలలు Sound Technicians కి కావాలి. ఆటల్లో ఆడుకునేవి, చివరికి అతి తక్కువ ఖరీదు అయినవి, బడ్డీకొట్లో దొరికేవైనా అవసరము అవుతాయి. 2) స్టీమ్ పడవ (Steam Boat) అలను కళ్లు పిల్లనగ్రోవితో అనుకరించవచ్చును. 3) సీసాలు, చిన్నగొట్టాలు, నోటితో ఊదగా వచ్చే ఈలలు కూడా కొన్ని చోట్ల ఉపయోగించవచ్చును. 4) వేట కోసము డప్పులు కొట్టేవారి ఈలలు (Trap Drummer's Whistlels) కూడా ఉపయోగించవచ్చును. పీడన శక్తి ఉన్న గాలి (Compressed Air) గల కు వాటి రబ్బరు గొట్టము తగిలించి నట్లయిన విస్తృతముగా ఈలల శబ్దము వచ్చును. 5) చిన్న స్టీమ్ ఈలలు (Steam Whistlels) కూడా ఈ పీడన శక్తి ఉన్న గాలి (Compressed Air) గల



'వలస' నాటకానికి ప్రదర్శన షీల్డ్ జి. ఆదిశేషగిరిరావు నుండి అందుకుంటున్న ఎస్.ఎం. బాషా



జి. ఆదిశేషగిరిరావు నుండి సత్కారం పొందుతున్న మహతి ఆడిటోరియం స్పెషల్ ఆఫీసర్ వేదవ్యాస రంగ భట్టర్

Tank కు తగిలించ వచ్చును. ఈలల శబ్దము పోంద వచ్చును. 6) దూరాన నుంచి వచ్చే ఈలలు శబ్దాలు రికార్డ్స్ ద్వారా ప్రతిభావంతముగా ప్రదర్శించవచ్చును.

**గాలి : Wind**

1) టేబుల్ ఫాన్ (Table Fan) తిరుగుతుండగా, దాని రెక్కలకు దళసరి కాగితము కొనను తగిలేటట్లు చేస్తే పెనుగాలి వీచే శబ్దాన్ని సృష్టించవచ్చును. 2) మైక్రోఫోన్ (Micro Phone) ముందు నోటితో గాలి ఊది, గాలి వీచిన శబ్దాన్ని సృష్టించ వచ్చును. 3) గాలి యంత్రము (Wind Machine) కాస్త శ్రమతో తయారు చేసుకోవడము వల్ల చాలా సార్లు దీనిని ఉపయోగించుకొన వచ్చును. ఈ యంత్రము ముఖ్యముగా గుండ్రముగా తిరిగే సిలెడర్ (Cylinder) లేక డ్రమ్ము (Rotating Drum) కలిగి ఉంటుంది. ఈ సిలెండర్‌కి రెండు ప్రక్కల వృత్తా కారములో చేసిన చెక్కలు అమర్చుకొని, సన్నని, పల్చని, పొడవుపాటి కర్రముక్కలతో ఈ రెండు చెక్కల్ని కలిపి మేకులతో కొట్టాలి. దీని మధ్యలో ఒక ఇరుసు (Spindle) అమర్చి, ఒక కర్ర చక్రము మీద ఆధారపడి నిలుస్తుంది. కేన్వాస్ (Canvas) గుడ్డ సిలెండర్ వెడల్పుకు తగినంతదిగా తీసుకొని సిలండర్ పైన కప్పి ఒక ప్రక్క బిగించి మరో ప్రక్క స్వేచ్ఛగా వదలి ఉండేటట్లు ఏర్పాటు చేసుకొనవలెను. అయినా ఈ ప్రక్క కాస్త బరువు తగిలించి ఉంచడము మంచిది. ఇరుసు (Spindle) కి ఒక ప్రక్క చేతి పిడి (Handle) అమర్చుకోవాలి. ఇదంతా బలిష్టమైన చెక్కచక్రము పై ఆధారపడి నిలుస్తుంది. సిలెండర్ మీద పొడవు పాటి కర్ర ముక్కలు ఒక్కొక్క దానికి మధ్య దూరము ఒక అంగుళము ఉండేటట్లు ఏర్పాటు చేసుకోవాలి. వీనినే 'స్లాట్స్' (Slats) అందురు. దీనిమీద వేసే గుడ్డ లేక కేన్వాస్–తెరచాప గుడ్డముక్క (A Strip of Sail Cloth) అయినా కావచ్చును, కుర్చీ కేన్వాన్ గుడ్డ (Deck Chair Canvas) అయినా కావచ్చును. రంగస్థల దృశ్యములో కేన్వాస్ గుడ్డ (Scenic Canvas) అయినా కావచ్చును. ఈ యంత్రమును చేతి పిడి సహాయముతో త్రిప్పినప్పుడు 'స్లాట్స్' (Slats) గుడ్డకు తగిలి రాపిడి పుట్టడంవల్ల గాలి వీచే శబ్దము వస్తుంది. ఇది త్రిప్పే వేగాన్ని బట్టికొద్దిగా గాలి వీచే శబ్దము నుంచి పెను తుఫానులో వీచే భయంకరమైన గాలి హోరు వరకూ పుట్టించ వచ్చును. తిరిగే వేగాన్ని బట్టే కాక గుడ్డ గట్టిగా లాగి పట్టి ఉంచిన విధానాన్ని బట్టి కూడా శబ్దములో మార్పు తీసుకొని రావచ్చును. అంటే 'బరువు'లు మా ర్పడాన్ని బట్టి శబ్దము ఆధార పడి ఉంటుంది.

**కఱ్ఱ చెక్కలు పడిపోయిన శబ్దము : Wood Crash**

కఱ్ఱ చెక్కలు కొన్ని తయారుచేసి చివరిలో ఏర్పాటు చేసిన రంధ్రాలలో తాడు పోనిచ్చి పై భాగమున కలిపి ముడివేసి ఒదులుగా తాడు ఒదలి పట్టుకొనుటకు వీలుగా ఉంచుకోవాలి. అవసరాన్ని బట్టి ఒక్కసారిగా వదిల పెట్టాలి. కఱ్ఱ చెక్కలు పడిపోయిన శబ్దము (Wood Crash) వస్తుంది.

**ప్రత్యేక ధృక్ఫలితములు : Sepcial Visual Effects**

ఎలక్ట్రికల్ దీపాల కాంతి ద్వారా చాలా దృక్ఫలితాల్ని పొంద వచ్చును. వర్షము, పొగలు, మంటలు, కదలే మేఘాలు, వంటి ఫలితాలను Optical Effects Projector ద్వారా సాధించ వచ్చును.

**పొగలు : Smoke**

1) పెద్ద డ్రమ్ములో పొగతో నింపి, మేత వేసి, కావలసి వచ్చినప్పుడు పైప్ ద్వారా స్టేజ్ మీదికి ఒదల వచ్చును.

2) పొగ వచ్చినట్లు చెయ్యాలంటే నీటి ఆవిరిని (Steam) కూడా ఒదలడము మరో పద్ధతి. 3) ఐస్ ముక్క (Dry Ice)ని నీటిలో వెయ్యడము వల్ల కూడా పొగలు వస్తాయి. 4) పొగ పెట్టె – స్మోక్ బాక్స్ (Smoke Box)లో స్మోక్ పౌడర్ Smoke Powder వేసి, ఎలక్ట్రికల్‌గా ప్రేల్చి/ కాల్చినట్లు (Detonate) చేసిన మండించిన పొగ వస్తుదది. దీన్ని గుమ్మము ద్వారా గాని, కిటికీ ద్వారా గాని ఫేన్ గాలితో విసర వచ్చును. ఈ విధముగా చేయడము వల్ల ఒక ప్రమాదము ఉంది. ఈ పొగ ప్రేక్షకులలోకి కూడా వెళ్ళి పోవచ్చును. దీనిని అరికట్టలేము. 5) టైటానియమ్ టెట్రా క్లోరైడ్ (Titanium Tetra Chloride) గనుక తేమగా ఉన్నగాలితో కలిస్తేనే పొగ వస్తుంది, లేదా దానికి కొంత నీరు పోసినా పొగ వస్తుంది, లేదా నీటిలో ఈ పౌడర్ ని కొద్దిగా వేసినా వెంటనే బాగుగా పొగలు వస్తాయి. దీనివల్ల ఒక అప్రయోజనము ఉంది. ఈ పొగ నటులు ఎక్కువగా పీలిస్తే ప్రమాదము.

( సశేషం)



నంది నాటకోత్సవంలో సత్కారం పొందుతున్న చిత్తూరి కలెక్టర్ రావత్, ఐ.ఎ.ఎస్.

# కళాతరంగాలు

✍ టి.వి. రంగయ్య

## ప్రగతి కళామండలి నాటిక పోటీలు

ఆంధ్రప్రదేశ్‌లో 57 సంవత్సరాల సుదీర్ఘ చరిత్రగల సత్తెన పల్లి ప్రగతి కళామండలి



'గాంధీ జయంతి'లో కాకరాల తదితరులు

తమ 58వ వార్షికోత్సవ సందర్భంగా 33వ కళా పరిషత్ నాటికల పోటీలను ఏప్రియల్ నెల 28,29,30వ తేదీలలో జరుపనున్నట్లు ప్రగతి కళా మండలి అధ్యక్షులు నూతలపాటి సాంబయ్య తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రథమ, ద్వితీయ, తృతీయ ప్రదర్శనలకు వరుసగా రూ. 6,000/, 5,500/-, 5,000/- నగదు బహుమతులను + షీల్డులు, ప్రాథమిక పరిశీలనలో ఎంపిక కాబడి ప్రదర్శించిన ప్రతి నాటికకు 4,000/- నగదు బహుమతి + ప్రదర్శనాజ్ఞాపికలను అందజేయ నున్నట్లు సంస్థ అధ్యక్షులు నూతలపాటి సాంబయ్య తెలియజేశారు.

పూర్తి చేసిన దరఖాస్తులను ఫిబ్రవరి 25వ తేదీ లోపల ప్రవేశ రుసుము రూ. 150/- తో యీ క్రింది చిరునామాకు పంపవలసినదిగా కోరుతున్నారు. ప్రాథమిక పరిశీలన మార్చి 1వ తేదీ నుండి ప్రారంభమవుతాయి. దరఖాస్తులను పొంద వలసిన, పూర్తి చేసి పంపవలసిన చిరునామ.

జె.ఎల్.ఎన్. శర్మ, ట్రెజరర్, ప్రగతి కళామండలి, సత్తెనపల్లి, పిన్ - 522403, గుంటూరు జిల్లా. ఫోన్స్ : (08641) 232 881, 232006, సెల్ : 9848034930

## రామన్ స్మారక పద్య నాటక దృశ్యముల పోటీలు:

మహతీ కళా స్రవంతి హైదరాబాదు వారు ఏప్రిల్ 2 నుండి 5 వరకు పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఎన్.టి.ఆర్. కళా మందిరము, హైదరా బాద్‌లో కె. రామన్ స్మారక పద్యనాటక దృశ్యముల పోటీలు హైదరాబాదు, సికిందరాబాదు, రంగారెడ్డి పరిధిలో నిర్వహించనున్నారు.

దరఖాస్తులు ప్రవేశ రుసుము (రూ. 200) లతో 20-2-2006 తారీఖు లోపల ఈ క్రింది అడ్రసునకు పంపగలరు.

సి.హెచ్. నాంచారయ్య, సీనియర్ ఎకౌంటెంట్ ఆఫీసరు (రిటైర్డ్), ప్లాట్ నెం.198, పద్మనాభ నగర్, హైదరాబాద్ - 500 028. ఫోన్: 23511868, సెల్: 9849639815

## గుంటూరు కళా పరిషత్ 10వ వార్షికోత్సవం

నాటకాభి వృద్ధి కోసం ఏర్పాటు చేసిన నాటక పరిషత్‌లు ఇటీవల కళారూపాల ప్రదర్శన వైపు మొగ్గుచూపుతున్నాయి. అసలే నాటక ప్రదర్శనా అవకాశాలు తక్కువగా ఉన్న సమయంలో పేరున్న పరిషత్‌లు ఆజో-విభో-కందాళం ఫౌండేషన్ బాటలోనే గుంటూరు కళా పరిషత్ జానపదుల జాతరను ఏర్పాటు చేసింది. అయితే ఈ జానపద రూపాల ప్రదర్శనలు నాటకాలను వదిలేసి చేయనవసరం లేదు. మరుగున పడుతున్న కళా రూపాలను ప్రోత్సహించడం మంచి ప్రయత్నమే కళా ప్రజలది. ప్రోత్సాహం పరిషత్‌ల వారిది.

గత తొమ్మిది సంవత్సరాలుగా నాటక పరిషత్‌లను నిర్వహిస్తున్న గుంటూరు కళా పరిషత్ ఈసారి సాంస్కృతిక మండలి, సాంస్కృతిక శాఖ ప్రోత్సాహం లభిస్తుంది కాబట్టి జానపద కళా రూపాల వైపు మొగ్గు చూపారు. జనవరి 27వ తేదిన జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ బొజ్జా ప్రారంభించిన ఈ జానపద కళారూపాలు గుంటూరులోని వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో జనవరి 30 వరకు జరిగాయి.



నంది నాటకోత్సవ బహుమతి ప్రదానోత్సవ సభలో కేంద్ర మంత్రి డా॥ దాసరి, రాష్ట్రమంత్రి ఎం. సత్యనారాయణ రావు, వెంకట రమణ, భూమన కరుణాకర్‌రెడ్డి,



డా॥ గరికపాటి 'మాభూమి' నాటకంలో
డా॥ మిక్కిలినేని, శ్రీమతి సీతారత్నం

చివరి రోజు పరిషత్ అనుబంధ సంస్థయిన గంగోత్రి వారి పల్నాటి భారతం పద్య నాటకాన్ని ప్రదర్శించారు. ఈ నాటకం ఈ సంవత్సరం నందిలో ఉత్తమ పద్యనాటకంగా ఎంపికైంది.

## ప్రవాసాంధ్ర ప్రజా నాట్యమండలి రజతోత్సవం

చత్తీస్‌గడ్ రాష్ట్రంలోని ప్రవాసాంధ్ర ప్రజా నాట్యమండలి రజతోత్సవ వేడుకలు బిలాయిలో సెక్టర్ -1లోని నెహ్రూ సాంస్కృతిక భవనంలో ఇటీవల జరి గాయి. ఈ కార్యక్రమానికి ఛత్తీస్‌గఢ్ తెలుగు మహా సంఘం అధ్యక్షులు జి. స్వామి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఇంకా ఇందులో ప్రజా నాట్యమండలి అధ్యక్షులు ఎల్.ఆర్. మూర్తి, కార్యదర్శి డి. యోగేశ్వరరావు, కళాకారులు సాగూరు నారాయణ స్వామి, కంచల అప్పల స్వామి ఇంకా సభాధ్యక్షులుగా పాల్గొన్న గౌరవాధ్యక్షులు కె.వి.ఆర్. శర్మ ఉపాధ్యక్షులు అధికార్ల కృష్ణారావు వందన సమర్పణ చేశారు.


వ్యాఖ్యాతగా సహాయ కార్యదర్శి ఎం. బాబురావు వ్యవహరించారు. ఈ సందర్భంగా బి.వి.ఎ. నాయుడు (విశాఖ పట్నం)ని సత్కరించారు. అనంతరం పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యా లయం సౌజన్యంతో మాయాబజార్ పౌరాణిక నాటకాన్ని ప్రదర్శించారు. ఇందులో బి.వి.ఎ. నాయుడు, బి. విజయసారధి, ఎ.వి. రాఘవ, బి. విజయసాయి, ఎం. శ్రీనివాస్ ప్రకాష్, ఎం. చల్లయ్య, డి. జగ్గారావు, బి.ఎ. నాయుడు, జె.ఎస్. రెడ్డి, బి. అప్పారావు, టి. రామినాయుడు, సిహెచ్. అప్పారావు, డి. విద్యావతి, పి. లలిత నటించగా బి.వి.ఎ. నాయుడు ఈ నాటకానికి దర్శకత్వం వహించారు.

## 'బాపు చెప్పిన మాట' నాటిక ప్రదర్శన

గాంధీ జయంతి సందర్భంగా జనవరి 31వ తేదీ హైదరాబాద్ సిటీ సెంట్రల్ లైబ్రరీ ఓపెన్ ఆడిటోరియంలో సరసనవరస సమర్పణలో డి. విజయ భాస్కర్ రచించిన 'బాపు చెప్పిన మాట' నాటిక ప్రదర్శన జరిగింది. ఈ నాటికకు ఏడిద గోపాల రావు దర్శకత్వం వహించడంతో పాటు గాంధీ పాత్రధరించారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా గుమ్మడి వెంకటేశ్వ రావు, చాట్ల శ్రీరాములు, డా॥ బి.వి. పట్టాభిరామ్, సిని దర్శకులు సూర్యచంద్ర, సుత్తివేలు పాల్గొని ఈ నాటికలో నటించిన ఎం.ఎస్.కె. ప్రభు, కె.కె. భాషాలకు రంగస్థల పురస్కారా లతో సత్కరించారు.

## మేలో లలిత కళాంజలి నాటకోత్సవాలు

లలిత కళాంజలి నాటక అకాడమి 24వ అఖిలభారత స్థాయి నాటకోత్సవాలు మే 15,26, 27,28 తేదీలలో నిర్వహించ బడతాయని సంస్థ అధ్యక్షుడు యియ్యపు రామలింగేశ్వరరావు, కార్యదర్శి ఇందుకూరి దిలిప్‌కుమార్ రాజు తెలిపారు. స్థానిక బొండాడ వెంకట్రాజు గుప్త మున్సిపల్ ఓపెన్ ఎయిర్ థియేటర్ లోని స్వర్గీయ కొటికలపూడి రాజమోహనరావు కళా ప్రాంగణములో నిర్వహించు ఈ నాటకోత్సవాలలో ప్రదర్శించు ప్రతి నాటికకు రూ. 4,000/-లు ప్రదర్శనా పారితోషికం యివ్వనున్నామని వారు తెలిపారు. ఉత్తమ ప్రదర్శనకు రూ. 5,500/-, ద్వితీయ ఉత్తమ ప్రదర్శనకు రూ. 5,000/-, తృతీయ ఉత్తమ ప్రదర్శనకు రూ. 4,500/-, ఉత్తమ రచనకు రూ. 1000/- నగదు బహుమతులతో పాటు ఇతర ఉత్తమ అంశములకు లలిత కళాంజలి అవార్డులు బహుకరించబడునని రామలింగేశ్వరరావు, దిలిప్‌కుమార్ రాజు తెలియజేశారు. ఈ నాటకోత్సవాలలో సంస్థ వ్యవస్థాపకుడు కోడి రామకృష్ణతో పాటు ప్రముఖ సినీ కళాకారులు పాల్గొననున్నారు. వివరాలకు మానాపురం సత్యనారాయణ, లావణ్య టైపు ఇనిస్టిట్యూట్, మఠంవీధి, పాలకొల్లు, ఫోన్: 08814-227307, సెల్ : 9440217038.



'మా భూమి' నాటకంలో కోసూరు పున్నయ్య, డా॥ మిక్కిలినేని, మిక్కిలినేని సీతారత్నం, భూపతిరాజు సూర్యాకాంతం

## బహుమతిగా అభినయ

భారతదేశ నాటక పత్రికలలోనే సరికొత్త అధ్యాయాన్ని సృష్టిస్తున్న 'అభినయ' మాసపత్రిక రాష్ట్రంలోని అన్ని జిల్లాలకే కాకుండా దేశంలోని 7 ప్రధాన నగరాలకు, అమెరికాలోని మూడు రాష్ట్రాలకు వెళుతూ నాటకాభిమానులను అలరిస్తుంది. పత్రికని తమ మిత్రులకు బహుమతిగా పంపదలచిన వారు చందాతోపాటు తమ పేరు, మిత్రుని చిరునామా పంపండి. చందా అందిన వెంటనే పత్రికతో పాటు చందా చెల్లించిన వారిపేరుని కూడా వారికి తెలియ జేస్తాము. ప్రకటన చూసి చాలామంది నాటకాభిమానులు నాటక మిత్రులు స్పందించి డి.డి.లు తమ మిత్రుల అడ్రసులు పంపించారు. వారికి కృతజ్ఞతలు.

మీ చందా ఎం.ఓ., డి.డి.,లను 'అభినయ' పేరిట పంపండి.

**చిరునామా :**

**A B H I N A Y A Telugu Theatre Monthly**

**# 6-1-181/1, Old C.I.B. Quarters, Opp. Line to Trinethra Super Market, Khairatabad, Hyderabad - 500 004. A.P. Cell: 9391111622**


**THE SCHOOL THE PEOPLE, WHO ARE INTERSTED**

# SATGURU

THE SCHOOL OF ARTS

**Courses Offred**

| | |
|---|---|
| * Oil Painting | * College Art |
| * Fabric Painting | * Drawing |
| * Cristal Painting | * Sketching for 2d Animation |
| * Water Painting | * Objective Drawing |
| * Glass Painting | * Nail Drawing |
| * Pot Painting | * Land Scaping |
| * Mural Painting | * Fountain Design |

**Class will be taken by : National & State award winners and professional Artists**

*SATYAVOLU RAMBABU*
*MOBILE: 9391001617*

Email: satguru_ram@yahoo. com www. geocities. com www.geocities. com/Satguru_rom

**For further information**

Address: H.O. : Shop No. 336, Padmavathi Plaza, Behind KPHB Bus Stand Bhagyanagar Colony, Opp. KPHB, Hyderabad - 72


## కళా హృదయులకు విజ్ఞప్తి

తెలుగునాటకాభివృద్ధికోసం అభినయ ప్రారంభించబడింది. తొలినుండి అదే లక్ష్యం కోసం ఎలాంటి స్వలాభాపేక్ష లేకుండా పత్రికని నడుపుతున్నాం. ఇందుకు ఎందరో పెద్దల ఆశీస్సులు, చందాదారులుగా మీ సహకారం లభించింది. అలానే మీ సహకారం కొనసాగ గలదని భావిస్తున్నాం. చందా ముగుస్తున్న చందాదారులు తమ చందాని దయ చేసి వెంటనే పంపండి.చందాదారులుగా మీరు రెన్యూవల్స్ చెల్లించినట్లయితే పత్రికకు కొంత ఊరట లభిస్తుంది. అభినయ అభిమానుల పత్రిక, కళాకారుల పత్రిక, కళాభిమానుల పత్రిక, అందరిపత్రిక రండి పత్రికను కాపాడుకుందాం తెలుగునాటకాన్ని ప్రపంచానికి తెలియచేద్దాం.

మీ చందాలు పంపవలసిన చిరునామా:

**అభినయ** తెలుగు నాటక మాసపత్రిక 6-1-181/1 ,ఓల్డ్ సి.ఐ.బి క్వాటర్స్, ఖైరతాబాద్, హైదరాబాద్ - 500 004, ఫోన్: 9391111622


**పౌరాణిక నాటకాలకు పెయింటింగ్ కర్టెన్స్ తయారు చేసి ఇవ్వబడును**

దర్బారు, ఫారెస్ట్, గార్డెన్, స్ట్రీట్ మొదలైన అన్ని రకాల కర్టెన్స్ ఆర్డర్‌పై తయారు చేయబడును. సంప్రదించండి.

**కె. ఆనంద్, ఆర్టిస్ట్**

దీప్తి ఆర్ట్స్, మారుతీనగర్, 2వ లైన్, పాత గుంటూరు, గుంటూరు - 522 001

సెల్ : **94407 57280**
**94415 04570**

**SURYA DIGITAL**

**S. Shiva Kumar**

Photo grapher & Video grapher
Spl: Portaits
# 6-1-182, Old C.I.B. Quarters Khairatabad, Hyderabad.
Ph: 98491 98450
23235805

**హాస్యవల్లరి**

వివిధ సందర్భాలలో జరిగే సాంస్కృతిక కార్యక్రమాలలో హాస్యవల్లరి, హాస్యనాటికలు, మిమిక్రీ, మేజిక్, శాస్త్రీయ నృత్యాలు ఇంకా మీకు కావలసిన అనేకమైన వైవిధ్యభరితమైన కార్యక్రమాల కోసం సంప్రదించండి.

**మూలయ్య బృందం**
ఫోన్ : 040 - 23055458

# ESSENCE OF ABHINAYA

In this issue, the editorial touches a new and thought provoking subject which calls for serious discussion. Now a days many dramas are being staged in different parts of Andhra Pradesh. Of late it is observed that when compared to men, women spectators are deplotably less in number in the auditoriums. It was not so in the past. How this major change occured in the attitude of the fair sex. Is it due to inferior quality of plays that prevents them from witnessing stage performances? Or is it due to the fact that they prefer sticking to T.V. at home, to coming all the way to the place of stage performance ? Ofcourse the latter reason seems to be partially correct. But we cannot subscribe to the former one, in view of the fact that quality of plays is not inferior on any count to cause disappointment or frustration to women - audience. Woman's attachment to domestic duties also doesn't stand for reason. Hence one and only reason seems to be men's encouragement to women is lacking. If men make it a point to bring their family members to the drama performance, it would definitely result in an amaging improvement.

In his article Dr. Kandi malla Sambasiva Rao seeks to project the image of Dr. Garikapati Raja Rao, the great stalwart of Telugu theatre, touching all aspects of his life. Dr. Raja Rao is responsible for bringing a revolutionary change and newlight in Telugu Theatre. The lofty plays like Mundadugu, Mabhoomi Parivarthana and Alluri Seeta Rama Raju directed and produced by him under the banner of 'Praja Natya Mandali' have become master pieces in the field of drama. It goes to the credit of Dr. Raja Rao to unearth and encourage a number of folk-arts from being obliterated. He made use of folk-arts in his dramas. He was the first director who brought drama to the doorsteps of the common people. Dr. Raja Rao's service stands remained in the annals of Telugu drama and theatre for all the years to come.

In this issue reviews on the plays and playlets staged in Nandi Drama Festivals do find place. Gedela Rama Rao and Gandavaram Subba Rami Reddy reviewed the merits and demerits of traditional drama and Social drama respectively.

In his article Bangaru Raju imparts technical knowledge in respect of lighting effects which is regarded as a part and parcel of stage craft.

Gadde Sreenivasa Rao gives out in his article as to the Nandi Drama Festivals took place at Tirupathi for 9 days. Information being exhaustive it would go a long way in preserving history to the future generations and research scholars as well.

In Kalatarangalu enormous information relating to cultural activities took place at various districts is made available to the readers at large. "The theatrical activities in Nizamabad district" written by Kanamala Raghavulu is informative in its nature. The other articles also will certainly throw light on the readers of Abhinaya.

Abhinaya always stands committed to the service of theatre by all means and at all times.

# DUGGIRALA SOMESWARA RAO

## A LUMINARY OF TELUGU THEATRE


**- Gandavaram**

Duggirala Someswara Rao, a veteram stage artist, director and a poet of distinction has been honoured recently by the Government of Andhra Pradesh at Tirupathi during "Nandi Drama Festivals - 2005". A Prestigious award called 'Nandamuri Taraka Rama Rao Theatre Award' has been bestowed on Duggirala for his outstanding contribution to Telugu Theatre in different capacities for over five decades with unstinted devotion. It is one of his characteristics that he prefers to keep himself aloof from any kind of publicity from the outset.

Indeed he is every inch an actor. Even at the age of 73 his participating in 'Prajanayakudu Prakasam' obviously reveals his attachment to the field he has chosen.

Someswara Rao was born on 7th, October, 1932 in Nandamur, a village in remote corner of West Godavari District of A.P. His is an educated and cultural family. His father Gouripathi Sastry was an eminent Sanskrit Scholar. Infact, all his sons are fortunate enough to inherit his amiable qualities.

After obtaining a degree in Civil Engineering, Duggirala worked as Civil Engineer in P & T Department and later on in Telecommunication Department. He retired as Executive Engineer in 1990.



DUGGIRALA SOMESWARA RAO

During his school days Duggirala was very much fond of acting on the stage and as such anxiously waiting for a chance.

As luck would have it, he got an opportunity to act as Srihari in 'Chintamani' a famous social drama. Although it was a female role D.S.R. did justice to it and proved his metal. Encouraged by his friends, he used to participate sporadically in other social plays also to quench his thirst for drama. However, his real acting career was said to be started when he was working in Visakhapatnam. He had the fortune of making acquaintance with Ganapathi Atchyuta Rama Raju. Rama Raju was a force to reckon with in Visakha in the sphere of drama. He used to organize monthly drama programmes under the banner of 'Visakha Nataka Kala Mandali'. He offered important roles to Duggirala in Nizam (Truth) and Tiraskruti (Refusal). Someswara Rao with his histrionic talents made the audiences spell-bound and has come out with flying colours. On transfer he went to Kurnool. There also he made his presence felt by taking part in dramas organised by 'Abhyudaya Kala Samithi'.

Duggirala, in tune with the times, participated in many

drama-competitions held in nook and corner of the state. He bagged many Best Actor Prizes. Now and then he was compelled to direct some plays. He proved himself efficient in that arena also. Transfer to Hyderabad is a landmark in his career.

Padmabhushan A.R. Krihsna, Veteran actor and director invited Duggirala to be a member of his Association. From that moment A.R. Krishna was all to him - a friend, guide and philosopher. Till the death of A.R.K., his cordial relationship continued to flourish forever.

He made friends with Manthri Sreenivasa Rao, Abburi Ramakrishna Rao and other stalwarts of that time. Under the direction of Abburi, Duggirala took part in 'Kanya Sulkam' as Karataka Sastry and Sakara in Mrutchakatika. In 1966 Mrutyukatika was staged in Delhi at Raj Bhavan in the presence of Sarvepalli Radha Krishna, then President of India. After the performance, the President all of a sudden came to the green room and specially appreciated Duggirala for his fine performance. Under the direction of A.R. Krishna, Duggirala had participated in 'Pratapa Rudreeyam', 'Maalapalli', Mahamantri Madanna, Samrakshakudu and other plays.

J.L. Narasimha Rao, Garimella Rama Murthy and Chatla Sreeramulu had established Vidyanagar Cultural Association and the same was being organised on sound lines. An invitation has been extended to Someswara Rao to join their Association. From that date he has become part and parcel of that Association. 'Maro Mohenjo daro' produced by Vidyanagar Cultural Association has become a milestone in the annals of Telugu theatre. The said play was directed by Chatla Sreeramulu, a living legend of contemporary theatre. Duggirala lived in the role of the Bhushan, a revolutionary in Maro Mohenjodaro.



*Duggirala in 'Mudra Rakshasam'*

Someswara Rao subsequently extended his field of activity. He has started directing plays. Idemiti, Vilunama and Putta directed by D.S.R. were highly appreciated by the audience. He directed 'Kaki engili', 'Cross Roads' 'AIR India' and 'Sreenadhudu' of Akella and brought enormous fame to the plays as well as the Association. Duggirala received Best Director award also in Nandi drama competitions, besides winning Best production prizes.

Duggirala is one of the founder members of RASA RANJANI, a cultural organization which aims at inculcating the habit of purchasing tickets for drama performances. Since 1993 this experiment is going on despite facing many hurdles in its way.

There is another aspect in the life of D.V.R. which needs to be taken cognizence of. He is a poet of first rank. He wrote more than thousand poems till now. To his credit he has already published 5 volumes of his works which gained popularity among the literary circles.

With all his genious and enviable qualities he prefers to be remain always simple - that is Duggirala Someswara Rao!

# THE REAL PICTURE OF TELUGU DRAMA

Gandavaram Subbarami Reddy

**(From the Last Issue)**

As such his style of writing is so akin to the comprehensive power of the common, illiterate villager. One peculiarity of his themes is that in 90 percent of his plays "Money" is the central point. He sought to impress on the audience as to how the money is the root cause for all evils in the society. Love, affection, emotions, Sentimental attachment what so-ever, get diluted in the presence or absence of money. No wonder even an unscrupuious, unprincipled, characterless politician is elevated to the highest position and can command respect from the mass to the class by money power. Genious of a greatman is trampled under the ignorant and unworthy feet of the moneyed-man. Kodali wrote his plays with optimistic tendency. All his plays have been produced on the stage and won laurels. It must be said of him that he endeavoured hard to promote dramatic art among the unsophisticated audience from the grassroot level. His social dramas have been staged widely in rural areas, in particular and urban areas in general. But it is not so in the case of big dramatists like Atreya, Gangadhara Rao, D.V. Narasa Raju, Gollapudi and others whose plays have largely been confined to towns and cities. Gurajada Appa Rao's Kanya Sulkam (Bride's Price) the master piece in Telugu dramatic literature is also not an exception to this. Famous stage actor K. Venkateswara Rao had taken up 'Donga Veeradu' and produced the play in several drama competitions and won best production awards. Venkateswara Rao lived in the role of Ramabrahmam, a soft wicked villian.

**Plays on Women's Problems:**

It is but natural that burning problems of the society reflect on contemporary literature. If a playwright doesn't do so, his work will not last long. From times immemorial woman has had the honoured place in the society. But it is doubtful whether women ever enjoyed freedom in its strict sense. Until the latter half of 19th century women had never ben allowed to acquaint themselves with education. There may be stray cases of women being educated but they are only a drop in the ocean. Too many restraints have been imposed on women in the gard of customs, conventions and the like which kept the woman as a prisoner with in four walls. By the dauntless courage, indomitable will and Herculeon efforts of great reformers like Veerasalingam, women education atleast formal education was made possible by the end of 19th century. Under the teeth of strong opposition from the orthodox people who were adamant to the emancipation of women, progressive minded youngsters continued their efforts under the guidance of like minded-elders.

Problems of women are many. For want of social consciousness among the people, the hurdles in the growth of women have not been altogether thwarted even in the modern age despite the achivement of increase in the percentage of women's education. Even in the present times educated women are being confronted with dowry system, problems of widowhood, lack of economic freedom, male domination, forced prostitution etc.

Their problems were effectively tackled by the playwrights of this decade.

The play 'Punarjanma' (Rebirth) written by Bellamkonda Ramadas (1923-1969) sought to emphasise the need for protecting the fallen women from their pathetic condition and kindle a light of hope, a better-living, for them. Prostitutes are not born. They are made of cruel society. Driven by poverty, helplessness and by force of circumstances women are made victims - not by will. It is not sufficient if enormous sympathies are showered on those women without extending a helping hand to alleviate their sorrows and tears.

In this play an ideal youngman comes to the rescue of a that "I am not concerned with your past life. I take you as you are". Even his family members received her as their daughter-in-law in the right earnest. While he is leading a happy life with her, there comes a villain who ruins the

fabric of peaceful environment of their family life. The hero, then falls in to Hamlet's dilemma of 'To be or not be be'. She, on her part, does not like to incur the displeasure of her husband by staying in the house. Instead, she prefers to get out of the house with out making a hue and cry, without finding fault with her husband's change of mind. At his point, the hero comes out of his inner conflict, repents and decides to adhere to the wedlock once for all.

The crux of the problem discussed in this play is different from what it looks like on the surface.

Usually young people assuming themselves as idealists, on little provocation or on their own accord jump at hasty conclusions and embark on adventures but at one stage or the other get stumbled and try to retrace their steps with repentance. They are incapable of over coming obstacles with a firm determination. Unless they desist from this kind of weakness no amicable solution will be arrived at to any of our social problems. Hence, the author's accentuation is laid on adherence to action rather than mere ideal.

Punarjanma has been successfully staged by 'Rasanasamkhya' and many other amateur organizations for over a decade. Bellamkonda Ramadas has three other plays to his credit. 'Athidi' (Guest), 'Akasaramanna' and 'Masterji - Though they are not inferior to Punarjanma yet they are not as popular as Punbarjanma. Ramadas has a distinctive style of his own. His dialogues are very simple and polished. Juxta position of incidents in his play reveals that he is an adept in stage craft. The play when presented at Andhra Nataka Kala Parishat was adjudged the best production besides winning laurels from the audience.

Yet another play 'Thiraskruti' (Refusal) written by 'Rachakonda Viswanadha Sastry, popularly known as 'Ravi Sastry', also deals with woman's problem. A pseudo-lover cheats a young woman who belongs to a poor middle class family. Her pleas and tears do not move him. He refused to marry her. The girl's family suffers humiliation at the hands of that wicked youngman. After knowing the facts, a friend of the girl's father took the initiative of approaching the boy's family and succeeds to obtain their consent - of course by force. But the girl bluntly refuses to marry him, saying that instead of agreeing to a forced marriage with a cunning jackal, unworthy, cheat, the prefers to remain unmarried and that she would like to face life - struggle, which is not new to her to tread on thorny path.

Incidents in this play are very few. The play does not run in ascending order and there is no climax as such. However, this drama was presented by eminent actors and earned reputation.

Ravi Sastry was an outstanding novelist and story writer in Telugu whose books are sold like hot-cakes. His themes are revolutionary in nature. He took characters from lower and middle class families to project and propagate his ideas in all his works whether is is a short story, novel or drama. Ravi Sastry wrote two other plays, namely : 'Nijam' (Truth) and 'Vishadam (Sorrow). These two were also successful on the stage. Rachakonda wrote plays occassionally and he never concentrated on theatre as other writers did, otherwise we would have received master pieces from his pen. Inapa Terulu (Iron Curtains) is an another successful play which describes the life struggle of woman who is an orphan. Her life was spoiled by the members of a rich family. Unable to bear humiliation and torture and woman commits suicide. During iterrrogation by the Inspector of police, each member of that wealthy family tries to pose himself or herself as innocent and declines to own responsibility. But in the enquiry it is made out clearly that they are all culprits and hypocrites. They did not physically kill the poor woman but by their inhuman behaviour and illtreatment they drove the lady to such an extent of committing suicide which tantamounts to murder, heinous crime. Here lies the message of the play.

**(To be continued...)**

Printer, Publisher & Owned by : Gadde Srinivas Rao, on befalf of Sree publications, # 6-1-181/1, Old C.I.B. Quarters, Khairatabad, Hyderabad - 500 004.
Phone: 040-55883036. Cell: 9391111622, Printed at: Plano Graphers, 5-8-300, Chirag Ali Lane, Mahesh Nagar, Hyderabad. Ph: 23203390

**Editor: Gadde Srinivasa Rao**